TIMES OF VARTHA (03-06-24)fff_times of varha main (13-2).qxd 6/3/2024 12:40 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలంగాణ | సోమవారం, 03 - జూన్ - 2024 | సంపుటి : 16 | సంచిక : 320 | పేజీలు 09 | వెల : 6/-


## మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ ఎన్నికలో బిఆర్ఎస్ విజయం



### నవీన్‌కుమార్ రెడ్డికి కేటీఆర్, హరీశ్ రావు, నిరంజన్ రెడ్డి శుభాకాంక్షలు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఉప ఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థి నవీన్‌కుమార్‌రెడ్డి ఘన విజయం సాధించారు. ఆయనకు పార్టీ నేతలు కేటీఆర్, హరీశ్ రావు, నిరంజన్‌రెడ్డి అభినందనలు తెలిపారు. పార్టీ అభ్యర్థి గెలుపునకు కృషి చేసిన బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. ఇక.. మార్చి 28న మహబూబ్‌నగర్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీకి ఉ ఎన్నిక జరుగగా, ఆదివారం ఉదయం ఓట్లను లెక్కించారు. ఈ క్రమంలో నవీన్ కుమార్ మొదటి ప్రాధాన్య ఓట్లతోనే కాంగ్రెస్ అభ్యర్థి మన్నె జీవన్ రెడ్డిపై 111 ఓట్ల తేడాతో విజయం సాధించారు. 1,437 ఓట్లు పోలవగా బీఆర్ఎస్‌కు 763, కాంగ్రెస్‌కు 652, స్వతంత్ర అభ్యర్థికి 1 ఓటు చొప్పున వచ్చాయి. మరో 21 ఓట్లు చెల్లనివిగా నిర్ధారించారు. కాగా, నవీన్‌కుమార్ విజయంతో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సంబురాలు చేసుకున్నారు. కౌంటింగ్ కేంద్రానికి చేరుకున్న మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి.. నీవన్‌కుమార్‌ను ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలిపారు.

## దశాబ్దాల స్వరాష్ట్ర కల సాకారం




టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

'దశాబ్దాల స్వరాష్ట్ర కలను సాకారం చేసుకొని దశాబ్దం గడిచిన సందర్బమిది. ఆధునిక భారతం కళ్లరా చూసిన మరో స్వాతంత్ర్య పోరాటం మన తెలంగాణ ఉద్యమం. బక్కపలచని, ఉక్కు సంకల్పం కలిగిన కేసీఆర్ పోరాట ఫలితమిది. అమరవీరుల ప్రాణత్యాగాల పునాదులపై ఏర్పడిన కొత్త రాష్ట్రం మనది. సబ్బండ వర్గాలు కొట్లాడి, పొట్లాడి మా రాష్ట్రం మాకంటూ సాధించుకున్న ప్రత్యేక రాష్ట్రమిది. 60 ఏళ్ల విధ్వంస గాయాలను పదేళ్ల వికాసంతో మాన్పేసుకున్న ఘనకీర్తి మన తెలంగాణది. పాలన చేతకాదంటూ నొసటితో వెక్కిరించిన వాళ్లే మనసు నిండా ప్రశంసించిన దశాబ్దమిది. తెలంగాణ ఆచరిస్తుంది.. దేశం అనుసరిస్తుందనేలా అనితర సాధ్యంగా సాగింది ఈ దశాబ్ద ప్రయాణం. శతాబ్దంలో సాధ్యంకాని అద్భుతాలు దశాబ్దంలో చేసి చూపింది మన తెలంగాణ. నాడు కరవు, రాళ్లురప్పాల, కల్లోలిత తెలంగాణ. నేడు పచ్చని, సుభిక్షమైన కోటి రతనాల వీణ నా తెలంగాణ. అదే స్ఫూర్తి, అదే సంకల్పం ఇకముందు ఉండాలని, తెలంగాణ దేశానికి దిక్సూచిగా కొనసాగాలని కాంక్షిస్తూ ఆకాంక్షిస్తూ. ప్రతి ఒక్కరికి తెలంగాణ దశాబ్ది ఉత్సావ శుభాకాంక్షలు.' అని కేటీఆర్ ట్వీట్ చేశారు.

# ఎగ్జిట్ పోల్స్ కాదు, మోడీ ఫాంటసీ పోల్స్

**న్యూఢిల్లీ:** లోక్ సభ ఎన్నికల ఎగ్జిట్ పోల్స్ విడుదలైన అనంతరం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తొలిసారి స్పందించారు. అవి ఎగ్జిట్ పోల్స్ కాదని..మోడీ పోల్స్ అని అభివర్ణించారు. జూన్ 4న వ్యూహంపై చర్చించేందుకు దేశ రాజధానిలో పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో సమావేశం నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడారు. శనివారం వెల్లడైనవి ఎగ్జిట్ పోల్స్ కాదని..మోడీ మీడియా పోల్స్ అని తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా కూటమి విజయం సాధించబోతోందని, 295 సీట్లకు పైగా గెలుచుకోబోతున్నామని చెప్పారు. కాంగ్రెస్ చీఫ్ ఖర్గే మాట్లాడుతూ..ప్రజల నుంచి వచ్చిన ఫీడ్ బ్యాక్ తర్వాత ఇండియా కూటమి 295 కంటే ఎక్కువ సీట్లను గెలచుకోబోతుందని స్పష్టంగా అర్థమైందన్నారు. దీనిని ఖర్గే ప్రజల సర్వేగా అభివర్ణించారు.

### రాహుల్ గాంధీకి బెంగళూరు కోర్టు సమన్లు

బిజెపి నాయకుడు ఒకరు దాఖలు చేసిన పరువు నష్టం కేసులో జూన్ 7న తమ ఎదుట హాజరుకావాలని కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీని బెంగళూరు కోర్టు శనివారం ఆదేశించింది. 2023 కర్నాటక అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బిజెపిపై 40 శాతం కమీషన్ అంటూ చేసిన ఆరోపణలపై కర్నాటక బిజెపి ప్రధాన కార్యదర్శి, ఎంఎల్‌సి కేశవ్ ప్రసాద్ దాఖలు చేసిన పరవునష్టం పిటిషన్‌లో రాహుల్ గాంధీకి కోర్టు సమన్లు జారీచేసింది. ఇదే కేసులో శనివారం 42వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ ఎదుట వ్యక్తిగతంగా హాజరైన ముఖ్యమంత్రి సిద్దరామయ్య, ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ బెయిల్ పొందారు.



# 3 జోన్లుగా తెలంగాణ

- ఆడబిడ్డల ప్రభుత్వం..
- తెలంగాణ అంటే పోరాటం.. రాష్ట చిహ్నంలో అది ప్రతిబింబించాలి
- గ్రీన్ తెలంగాణ.. డ్రగ్స్ పై ఉక్కుపాదం
- మూసీ సుందరీకరణ.. : సీఎం రేవంత్ రెడ్డి






టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

తెలంగాణ రాష్ట్రాన్ని 3 జోన్లుగా విభజించినట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ ఓఆర్ఆర్ పరిధిలో ఉన్న ప్రాంతం అర్బన్ తెలంగాణ, ఓఆర్ఆర్ నుంచి రీజినల్ రింగ్‌రోడ్డు ప్రాంతం వరకు సబ్ అర్బన్ తెలంగాణ, రీజినల్ రింగ్ రోడ్డు నుంచి తెలంగాణ సరిహద్దు వరకు గ్రామీణ తెలంగాణగా ఏర్పాటు చేస్తామని చెప్పారు. మూడు ప్రాంతాలకూ త్వరలో అభివృద్ధి ప్రణాళికలు ప్రకటిస్తామని సీఎం అన్నారు. ఆదివారం పరేడ్ గ్రౌండ్ లో జరిగిన తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో సిఎం రేవంత్ పాల్గొని మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన వెంటనే బానిస సంకెళ్లను తెంచి ప్రజాపాలనను అందిస్తున్నామని సిఎం తెలిపారు. దొరల తెలంగాణను ప్రజా తెలంగాణగా మార్చామని చెప్పారు. కాంగ్రెస్ పాలనలో పాలకులు, పాలితుల మధ్య గోడలు బద్దలు కొట్టామని వివరించారు. ప్రజల ఆకాంక్షలు ప్రతిబింబించేలా తెలంగాణ చిహ్నం ఆవిష్కరిస్తామన్నారు. మూసీ సుందరీకరణ పథకం ద్వారా వెయ్యి కోట్లతో పరివాహక ప్రాంతం ఉపాధికల్పన జోన్ గా ఏర్పాటు చేస్తామని అన్నారు. ఆర్థిక క్రమ శిక్షణకు ప్రాధాన్యం ఇస్తూనే అభివృద్ధిలో రాజీలేని కృషి చేస్తామని.. హైదరాబాద్ నగరాన్ని ప్రపంచ పటంలో నిలిపేలా అభివృద్ధి చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

### ఆడబిడ్డల ప్రభుత్వం

మహాలక్ష్మీ పథకం ద్వారా కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలన్నది మా సంకల్పం. మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు సరైన మార్కెటింగ్ సదుపాయం కల్పిస్తాం. విద్యార్థుల యూనిఫార్మ్ కుట్టే ఆర్డర్ మహిళా సంఘాలకే అప్పగించాం. గ్యాస్ బండను కేవలం రూ.500కే ఇచ్చే పథకాన్ని ప్రారంభించాం.

### తెలంగాణ అంటే పోరాటం.. రాష్ట్ర చిహ్నంలో అది ప్రతిబింబించాలి

చిహ్నం ఒక జాతి చరిత్రకు అద్దం పడుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకల సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జై తెలంగాణ నినాదంతో ప్రసంగాన్ని ప్రారంభించిన సీఎం రేవంత్‌రెడ్డి .. జాతి చరిత్ర మొత్తం నిక్షిప్తమై ఉండేది చిహ్నంలో మాత్రమేనని తెలిపారు. తెలంగాణ అంటే ధిక్కారం, పోరాటం అని.. రాష్ట్ర అధికారిక చిహ్నంలో అది ప్రతిబింబించాలని వ్యాఖ్యానించారు. ఆ దిశగా ప్రజా ప్రభుత్వం నూతన చిహ్నాన్ని రూపొందించే పనిలో ఉందని వెల్లడించారు. వివిధ వర్గాల నుంచి వచ్చిన సూచనలు, సలహాలు పరిగణనలోకి తీసుకుని నూతన చిహ్నాన్ని రూపొందించే పనిలో ఉన్నామని స్పష్టం చేశారు.

మిగతా 5లో..

### రైతును రాజును చేయడం మా సంకల్పం

## ఈవీఎంలను తారుమారు చేసేందుకే ఎగ్జిట్ పోల్స్..

### అరవింద్ కేజ్రీవాల్



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఎగ్జిట్ పోల్స్ ఫేక్ అని ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ విమర్శించారు. ఈవీఎంలను తారుమారు చేసేందుకే ఫలితాలకు మూడు రోజుల ముందు ఎగ్జిట్ పోల్స్‌ను విడుదల చేశారని ఆయన ఆరోపించారు. ఆదివారం జైలులో సరెండర్‌కు ముందు ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) కార్యాలయంలో పార్టీ కార్యకర్తలనుద్దేశించి అరవింద్ కేజ్రీవాల్ మాట్లాడారు. '2024 లోక్‌సభ ఎన్నికల ఎగ్జిట్ పోల్స్ నిన్న (శనివారం) వెలువడ్డాయి. నేను చెప్పేది రాసుకోండి. ఈ ఎగ్జిట్ పోల్స్ అన్నీ ఫేక్. ఒక ఎగ్జిట్ పోల్ రాజస్థాన్‌లో బీజేపీకి 33 సీట్లు ఇచ్చింది. అయితే అక్కడ మొత్తం 25 సీట్లు మాత్రమే ఉన్నాయి' అని అన్నారు. కాగా, ఈవీఎంలను తారుమారు చేసేందుకే బీజేపీకి అనుకూలంగా, ఏకపక్షంగా ఎగ్జిట్స్ పోల్స్ వెలువడ్డాయని అరవింద్ కేజ్రీవాల్ ఆరోపించారు. 'అసలు సమస్య ఏమిటంటే, కౌంటింగ్‌కు మూడు రోజుల ముందు నకిలీ ఎగ్జిట్ పోల్స్ ఎందుకు వెల్లడించాల్సి వచ్చింది. దీనికి సంబంధించి అనేక సిద్ధాంతాలున్నాయి. యంత్రాలను (ఈవీఎంలు) మార్చడానికి వారు ప్రయత్నిస్తున్నారన్నది వాటిలో ఒకటి' అని అన్నారు. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయేకు 350కు పైగా సీట్లు వస్తాయన్న ఎగ్జిట్ పోల్స్‌పై ఆయన అనుమానాలు వ్యక్తం చేశారు.

## ఎగ్జిట్ పోల్స్ ఓ గ్యాంబ్లింగ్..

### గెలుపోటములు మనకు లెక్కకాదు : కేసీఆర్



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఎగ్జిట్ పోల్స్ ఒక గ్యాంబ్లింగ్ అని బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. ఇదంతా ఓ గ్యాంబ్లింగ్‌లా తయారయ్యిందని వ్యాఖ్యానించారు. ఒక్కో సర్వే సంస్థ ఒక్కోలా లెక్కలు చెబుతున్నాయని విమర్శించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకల్లో ఆయన మాట్లాడారు. 'రాజకీయ ఫలితాలు వస్తుంటాయి. పోతుంటాయి. గెలుపోటములు ఎలా ఉన్నా ప్రజాక్షేత్రంలో పనిచేస్తూనే ఉండాలి. ఎగ్జిట్ పోల్స్‌లో బీఆర్ఎస్‌కు 11 స్థానాలు వస్తాయని ఓ సంస్థ చెబితే.. ఒక సీటే వస్తుందని మరో సంస్థ చెప్పింది. చెప్పారు. 11 సీట్లు వచ్చినంత మాత్రాన పొంగిపోయేది లేదు. మూడు సీట్లు వచ్చినంత కుంగిపోయేది లేదు. రాజకీయంగా జయాపజయాలు మనకు లెక్కకాదు' అని వ్యాఖ్యానించారు.

TIMES OF VARTHA (03-06-24)fff_times of varha main (13-2).qxd 6/3/2024 12:40 AM Page 2



# తెలంగాణ సాధనలో జర్నలిస్టులది కీలక పాత్ర

**ఈ పదేళ్లలో జర్నలిస్టుల పరిస్థితి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లుగా ఉంది**

**నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదంతో ఉద్యమించి సాధించుకున్న రాష్ట్రం అప్పుల పాలయింది**

**అలాంటి జర్నలిస్టులను గుర్తించి ప్రాధాన్యత ఇవ్వాలి**

**ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సంజీవ్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



తెలంగాణ రాష్ట్రం సాధించుకొని దశాబ్ది కాలం పూర్తి అయిన సందర్భంగా టీయూడబ్ల్యూజే - ఐజేయు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిజామాబాద్ లోని తెలంగాణ అమర వీరులను స్మరించుకుని, పూల మాలలు వేసి స్థూపం వద్ద నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యునియన్ జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సంజీవ్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధనలో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమైనదని, అయినప్పటికీ ఈ పదేళ్లలో జర్నలిస్టుల పరిస్థితి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లుగా ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం సిద్ధించి పదేళ్లు పూర్తి అయినప్పటికీ ఇంకా రాష్ట్రంలో ఎక్కడి పరిస్థితులు అక్కడే ఉన్నాయని అన్నారు. మన నీళ్లు, నియామకాలు, నిధులు అనే నినాదంతో ఉద్యమించి సాధించుకున్న తెలంగాణ అప్పుల పాలు అయిందనే విషయాన్ని గమనించాలని అన్నారు. నిజంగా తెలంగాణ అమర వీరుల త్యాగాల ఫలితంగా వచ్చిన తెలంగాణలో నీళ్లు, నియామకాలు, నిధుల అమలు, పంపిణీపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన రాష్ట్రంలోని జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పత్రిక రంగంలో ఉద్యోగాలు పోతాయని తెలిసిన పత్రిక యాజమాన్యాలను కాదని ఉద్యమించిన జర్నలిస్టులు రోడ్డున పడ్డ సంగతి గుర్తు చేశారు. అలాంటి జర్నలిస్టులను గుర్తించి తగిన ప్రాధాన్యతని ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బొబ్బిలి నర్సయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి అరవింద్ బాలాజీ, జిల్లా కోశాధికారి సిరిగాద ప్రసాద్, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి జి. సంజీవరెడ్డి, అక్రిడిటేశన్ కమిటీ సభ్యుడు పాకాల నర్సింలు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు రాజేష్, ప్రధాన కార్యదర్శి ధనుంజయ్, నిజామాబాద్ ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు అంతడుపుల రామకృష్ణ, బైరా శేఖర్, గోవిందరాజు తదితరులు పాల్గొన్నారు.

## వీరాపూర్‌లో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం బీర్కూర్ మండలం వీరాపూర్ గ్రామంలో భారతీయ రాష్ట్ర సమితి పార్టీ ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగరవేసి ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం నిర్వహించారు .ఈ సందర్భంగా బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు తడుకలు నారగౌడ్ మాట్లాడుతూ తెలంగాణ మళ్లీ దశ ఉద్యమాల్నికీ ఊపిరి పోషిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. సబ్బన్న వర్గాలని ఒక్క తాటికి పై తెచ్చి తెలంగాణ ఉద్యమానికి ఉవ్వెత్తిన ఎగిసిపడేల చేసింది కేసిఆరై , ఆయన అమర నిరాహార దీక్ష తో కేంద్రం దిగి వచ్చి తెలంగాణ రాష్ట్రంను ఏర్పాటు చేసుకున్నాం .బిఆర్ ఎస్ ప్రభుత్వం ఏర్పడి 10 సంవత్సరాలలో అన్ని వర్గాలకు అభివృద్ధితొ స్వయం పాలనను ప్రజలకు అందించారు అని గుర్తు చేశారు .ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ కుర్మగంగారం. బి ఆర్ ఎస్ నాయకులు జంగం గంగారం, మొగ్గులన్ ,. భూదయ్య, తదితరులు, పాల్గొన్నారు.

## అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పించిన మలిదశ తెలంగాణ ఉద్యమకారుల పోరం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ



అమరుల త్యాగం వెలకట్టలేనిది.. వారి త్యాగాల గుర్తుగా కట్టుకున్న అమర వీరుల స్థూపం ఎల్లకాలం మన గుండెల్లో నిలిచి ఉంటుంది.. జోహార్ తెలంగాణ అమరవీరులకు జోహార్.. జోహార్ అంటూ బాన్సువాడ మండలంలోని కొయ్యగుట్ట లో ఉన్న అమర వీరుల స్థూపం వద్ద ఆదివారం అమరవీరులకు నివాళులర్పించి అక్కడినుండి బాన్సువాడ మండల మలి దశ ఉద్యమ కారుల ఫోరం మండల అధ్యక్షులు మాసాని చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జూన్ 2 తెలంగాణ రాష్ట్రఆవిర్భావదినోత్సవాన్నిపురస్కరించుకుని మలి దశ ఉద్యమ కారులు అమర వీరులను స్మరించుకుని, ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమని ఉదేశించి మండల అధ్యక్షులు మసాని శేఖర్ రెడ్డి మాట్లాడుతూ ఎందరో అమర వీరుల ప్రాణ త్యాగల స్ఫూర్తితో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 11ఏళ్ళు పూర్తి చేసుకొని అభివృద్ధి వైపు దూసుకుపోతు ఇతర రాష్ట్రాల కంటే ముందు వరుసలో ఉంది అని తెలిపారు.మలిదశ ఉద్యమకారుల డివిజన్ సెక్రెటరీ ఉడుత గంగాధర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు గంగాధర్ దేశాయ్, బాన్సువాడ మండల ఉద్యమ కారుల అధ్యక్షులు మాసానిచంద్రశేఖర్ రెడ్డి, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి ఉడుత గంగాధర్, మలిదశ ఉద్యమకారుల డివిజన్ ముఖ్య సలహాదారు పెద్దపట్లోలదేవేందర్ రెడ్డి,నియోజకవర్గ ఉపాధ్యక్షులు ఎద్దుబోలెకృష్ణ,మలిదశ మండల సెక్రెటరీగంజివర్చందు,ఉపాధ్యక్షులుకొర్ర భీమా నాయక్,ఎర్ర వట్టిసాయిబాబా, కాల్వశ్యామ్,విజయ్. రాజు. తదితరులు, పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ జండా ఆవిష్కరణ

**బోర్లం గ్రామ బారాస నాయకులు..**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ గ్రామీణ మండలం బోర్లం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్బంగా తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ప్రాణ త్యాగం చేసిన అమరులను స్మరించుకుంటూ. ఆదివారం బోర్లం లో భారత రాష్ట్ర సమితి జండా ఆవిష్కరణ చేసిన బోర్లం గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు గోపన్ పల్లి సాయిలు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రము 10సంవత్సరాలు అయిన సందర్బంగా తెలంగాణ రాష్ట్రము కెసిఆర్ నాయకత్వం లో సుభిక్షంగా వుండేదనిప్రజలు గుర్తుకు చేసుకున్నారని అన్నారు . ఈకార్యక్రమం లో బాన్స్ వాడ మండల రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి, బాన్సువాడ ఏఎంసి మాజీ చైర్మన్ నెర్రె నర్సింలు, మండల బి ఆర్ ఎస్ ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ గౌడ్, బోర్లం రెడ్డి సంగం అధ్యక్షులు పెద్ద పట్లోళ్ల పర్వా రెడ్డి ,మాజీ ఉపసర్పంచ్ మంద శ్రీనివాస్, మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు సయ్యద్ జలీల్, మండల బి ఆర్ ఎస్ పార్టీ కోశాధికారి మన్నే చిన్న సాయిలు, బోర్లం బి ఆర్ ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు కల్లూరి రాజారామ్, సయ్యద్ సులేమాన్, గ్రామ బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు, మమ్మాయి కాశీరం సునుగురు సత్యం, సయ్యద్ అమిన్, సయ్యద్ వహిద్, శ్రీహరి ,ఎర్రోళ్ల బాలు, కాదిరెడ్డి శ్రీనివాస్,ఏడే రవి, తదితరులు, పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలో పాల్గొన్న బాన్సువాడ బారాస ముఖ్య నాయకులు..



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

తెలంగాణ భవన్ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలల్లో బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు పోచారం సురేందర్ రెడ్డితో కలిసి ఆదివారం పాల్గొన్న రైతు బంధు జిల్లా అధ్యక్షులు డాక్టర్ దుద్దాల అంజి రెడ్డి , మండల బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు భానోత్ మోహన్ నాయక్ ,బుడిమి సహకార సంఘం మాజీ అధ్యక్షులు శ్రీ పిట్ల శ్రీధర్ , కోటగిరి జెడ్పీటీసీ శంకర్ పటేల్, జిల్లా కాప్షన్ సభ్యులు సిరాజ్, మాజీ ఏఎంసి చైర్మన్ హమీద్ , తోపాటు బాన్సువాడ నియోజక వర్గ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు, పాల్గొన్నారు.

## బారాస ఆధ్వర్యంలో గ్రామ గ్రామాన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నీ యోజకవర్గంలోని భారత రాష్ట్ర సమితి పార్టీ కుటుంబ సభ్యుల, ప్రజాప్రతినిధుల, మండల పార్టీ అధ్యక్షుల,గ్రామ పార్టీ అధ్యక్షుల,అనుబంధ సంఘాల అధ్యక్షుల,కార్యవర్గ సభ్యుల, ముఖ్య నాయకుల, కార్యకర్తల ఆధ్వర్యంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. జూన్ 02 న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బారాస పార్టీ రాష్ట్ర అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు , వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు , మాజీ మంత్రి, మాజీ శాసనసభ సభాపతి, బాన్సువాడ నియోజక వర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి సూచన మేరకు ప్రతి గ్రామంలో, ప్రతి మండల కేంద్రంలో ఉదయం 08 గంటలకు జాతీయ జెండా తోపాటు బిఆర్ఎస్ పార్టీ జెండాను ఎగురవేసి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో అందరు బారాస పార్టీ ప్రజాప్రతినిధులు, అన్ని కమిటీల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయడం పట్ల బారాస పార్టీ రాష్ట్ర నాయకులు బారాస పార్టీ బాన్సువాడ నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు.

## న్యాయం జరిగేంత వరకు పోరాటం ఆగదు..

**బాధితురాలు లగ్నేశ్వరి...**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



తనకూ తన రెండు నెలల పాపకు న్యాయం జరిగేంత వరకు తన పోరాటం ఆగదని గుండవారి లగ్నేశ్వరి అన్నారు. వర్ని మండల కేంద్రంలోని తాసిల్దార్ బాన్సువాడ నియోజకవర్గం వర్ని మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ఎదుట ఆమె నిరసన చేసి ,తనకు న్యాయం చేయాలంటూ వినతి పత్రాన్ని తహసిల్దార్ సాయిలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనకు జలాల్పూర్ గ్రామానికి చెందిన సతీష్ అనే వ్యక్తి రెండు సంవత్సరాలుగా హైదరాబాదులో ఉంచి పెళ్లి చేసుకుంటానని, తనతో జీవనం కొనసాగించి, నాలుగు నెలల పాపకు జన్మనిచ్చారని తెలిపింది, పెళ్లి చేసుకుంటా అని మాయమాటలు చెప్పి, మోసం చేశాడని ప్రస్తుతం పెళ్లి చేసుకోమంటే ఇంకో పెళ్లి చేసుకోవడానికి సిద్ధమవుతున్నాడని పేర్కొన్నారు. ఇప్పటికైనా న్యాయం చేయాలని కోరింది. అనంతరం తాసిల్దార్ సాయిలు తోపాటు సిఐ జైస్ రెడ్డి తో మాట్లాడి ఫిర్యాదు ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ కచ్చితంగా న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు.

## జడ్.పి.హెచ్.ఎస్ చిన్నగూడూరులో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు..!



టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి

స్థానిక చిన్నగూడూరులో తెలంగాణ ప్రభుత్వం ప్రతి సంవత్సరం జూన్ 2న నిర్వహించే రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా జడ్పీహెచ్ఎస్ చిన్నగూడూరులో ప్రధానోపాధ్యాయులు ఎన్. రవికుమార్ వేడుకల్లో పాల్గొని ఉదయం 8 గంటల 30 నిమిషాలకు జాతీయ జెండాను ఆవిష్కరించి,అవతరణ దినోత్సవ సందేశాన్ని అందించారు. దశాబ్దాలుగా (1969 నుండి 2014వరకు) వివిధ దశలలో సాగిన తెలంగాణ ఉద్యమంలో వందలాది మంది ఆత్మహత్యలు చేసుకొన్నారు. ప్రత్యేక తెలంగాణ అంశంపై 2010లో శ్రీకృష్ణ కమిటీ ఏర్పాటై ఆరు ప్రతిపాదనలు చేసింది. ఆ ప్రతిపాదనలతో 2013,జూలై 30న ప్రత్యేక తెలంగాణ కొరకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటి తీర్మానం చేయగా, 2013 అక్టోబరు 3న కేంద్ర మంత్రిమండలి ఆమోదం లభించగా... 2014, ఫిబ్రవరి 18న తెలంగాణ ఏర్పాటు బిల్లుకు భారతీయ జనతా పార్టీ మద్దతుతో లోకసభలో, ఫిబ్రవరి 20న రాజ్యసభ ఆమోదం పొందింది. 2014లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విభజనను ఆదేశిస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, 2014 (తెలంగాణ బిల్లు)ను ప్రవేశపెట్టింది. 2014 మార్చి 1న బిల్లుపై రాష్ట్రపతి ఆమోదం లభించగా, 2014 జూన్ 2వ తేదీన దేశంలో 29వ రాష్ట్రంగా నూతనంగా అవతరించిందని చెప్తారు. ఈ కార్యక్రమంలో యుపిఎస్ హెచ్.ఎం లలిత,ఎం.ఏ రెహమాన్,శ్రీనివాస్ రెడ్డి, రేణుకాదేవి, రఘుపతి, పుష్పలీల,కొలిపాక శ్రీనివాస్,సోని,సతీష్ కుమార్, హరిచంద్, నాగార్జున,హారతి,శ్రీలత, సరోజలు పాల్గొన్నారు.

## ఎంపీపీ నీరజ వెంకట్ రామ్ రెడ్డి వివాహ వేడుకలలో బోర్లం నాయకులు,కార్యకర్తలు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్స్‌వాడ మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు (ఎంపీపీ )దొడ్ల నీరజా వెంకట్ రామ్ రెడ్డిపుణ్య దంపతుల27వ వివాహ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని దంపతులకు కేక్ కట్ , సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేసిన బోర్లం గ్రామ బి ఆర్ ఎస్ నాయకులులికార్యకర్తలు. ఈ కార్యక్రమం లో రెడ్ క్రాస్ మండల అధ్యక్షులు కే శ్రీనివాస్ రెడ్డి బాన్స్ వాడ, ఏఎంసి మాజీ చైర్మన్ నేర్రే నర్సింలు ,బోర్లం గ్రామ బి ఆర్ ఎస్ అధ్యక్షులు గోపన్ పల్లి సాయిలు, బోర్లం రెడ్డి సంగం అధ్యక్షులు పెద్ద పెట్లోళ్ల పర్వా రెడ్డి,మండల బి ఆర్ ఎస్ ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ గౌడ్, మండల బి ఆర్ ఎస్ నాయకులు దొడ్ల మహేందర్ రెడ్డి, బోర్లం గ్రామ పెద్దలు పుట్టి లక్ష్మణ్, మమ్మాయి కాశీరం, సయ్యద్ జలీల్, గ్రామ బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు మన్నే చిన్న సాయిలు, మమ్మాయి లక్ష్మణ్ ,రమేష్ ,డాక్టర్ సాయిలు, కాపర్తి భరత్ ,నల్లోళ్ల సాయిలు, సయ్యద్ అమిన్, మన్నే అనిల్ కుమార్, మెహరాజ్, మోచి గంగారాం, మన్నే సురేష్, నల్లోల భాస్కర్ ,నర్సింలు ,తదితరులు, పాల్గొన్నారు.

## తెలంగాణ అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించిన కలెక్టర్, ప్రజాప్రతినిధులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ లో గల అమరవీరుల స్మారక స్థూపం వద్ద అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, నగర మేయర్ నీతూ కిరణ్, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్, అదనపు కలెక్టర్ అంకిత్, నగరపాలక సంస్థ కమిషనర్ మకరంద్ తదితరులు పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.






అమరవీరుల త్యాగాల పునాదులపై, పోరాడి సాధించుకున్న తెలంగాణ నేడు అన్ని రంగాలలో అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోందని కలెక్టర్ అన్నారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల స్ఫూర్తితో తెలంగాణ ప్రగతిలో అన్ని వర్గాల ప్రజలు మమేకం కావాలని పిలుపునిచ్చారు.



జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
03-06-2023
3

# బాన్సువాడలో పుట్టగొడుగుల వెలుస్తున్న
# ప్రైవేట్ ఆసుపత్రులు...



**ఆర్ఎంపి, పి ఏం పిలతో కన్సల్ట్**

**రిఫర్... రిఫర్**

**రిఫర్ దందాలో కమిషన్**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ పట్టణంలో రోజురోజుకు ప్రైవేట్ ఆస్పత్రిలో పుట్టగొడుగుల వెలుస్తున్నాయి ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్తే చాలు ధనార్జమే ధ్యేయంగా కొనసాగుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. ఆసుపత్రిలోనే ల్యాబ్, ఎక్స్రే,మెడికల్ తదితరు కావాల్సినవన్నీ ఉండడంతో పాటు ఏ కొంచెం ల్యాబ్ ఎక్స్రే పరీక్షలు చేయించాలని సంబంధిత వైద్యులు రాస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. దీనికి తోడు మెడికల్ బిల్లులు తడిసి మోపాడు అవుతున్నాయని, ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్తే సమయానికి వైద్యం అందుతుందో లేదో అని ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్తే జేబులో ఒక చిల్లులు పడుతున్నాయని పలువురు రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బాన్సువాడ పట్టణం రోజు రోజుకు విస్తరిస్తున్నడంతో చుట్టుపక్కల ప్రాం తాల నుంచి బాన్సువాడకు ప్రతిరోజు ప్రజలు వస్తుంటారు. కాగా ప్రైవేట్ ఆస్పత్రులకు వచ్చే రోగులకు అందిన కాడికి దండుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఫీజుల నియంత్రణ కరువు ప్రైవేట్ ఆస్పత్రిలో ఫీజుల నియంత్రణ లేఖలు పోవడంతో అటు మెడికల్ ల్యాబ్ ఎక్స్రే ఆసుపత్రి బెడ్ చార్జీలు ఇలా అనేక రకాలుగా ఇష్టానుసారంగా సంబంధిత ఆసుపత్రి వారు ఎంత వేస్తే అంత కట్టాల్సిందే. పేదలు అత్యవసర పరిస్థితుల్లో ఆసుపత్రులకు వస్తే ఎలాంటి కనికరం చూపడం లేదని లేదంటే ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లాలని సూచిస్తున్నారని సమాచారం.

## ఆర్ఎంపి, పి ఏం పిలతో కన్సల్ట్

పట్టణాల్లో కొనసాగుతున్న పలు ప్రైవేట్ ఆస్పత్రులు గ్రామీణ ప్రాంతాల్లోని ఆర్ఎంపి పి.ఎం.పి లతో కన్సల్ట్ అయి ఒక పేషెంట్ కి ఇంత అంటూ కమిషన్ అందజేస్తున్నట్లు తెలుస్తుంది. పూర్తిస్థాయిలో దీనిపై విచారణ చేపడితే అసలు వాస్తవాలు బహిర్గతం అవుతాయని పలువురు మేధావులు అభిప్రాయ పడుతున్నారు.

## రిఫర్... రిఫర్

బాన్సువాడ ప్రైవేట్ ఆసుపత్రులకు వెళితే ఏదైనా అత్యవసరమైతే చాలు వైద్యులు నిజాంబాద్ హైదరాబాద్ రిఫర్ రిఫర్ అంటూ పంపిస్తున్నారని పైపై వైద్యం చేయడం తప్ప ఏదైనా సీరియస్ ఉంటే పట్టించుకోవడంలేదని పలువురు ఆరోపిస్తున్నారు. జ్వరం, దగ్గ , జలుబు, వాంతులు తదితర వైద్యం చేయడమే తప్ప సీరియస్ ఉంటే కనీసం అడ్మిట్ కూడా చేసుకోవడం లేదని తెలుస్తుంది. పేద మధ్యతరగతి వారికి సరైన వైద్యం అందుతుందా ఫీజులు ఎలా ఉన్నాయి? ల్యాబ్ ఎక్స్రే మెడికల్ లపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి అసలు వాస్తవాలు బహిర్గతం చేయాలని పలువురు అభిప్రాయ పడుతున్నారు.

## రిఫర్ దందాలో కమిషన్

ఫలానా ఆసుపత్రి నుంచి నిజాంబాద్ హైదరాబాద్ ఆసుపత్రులకు రిఫర్ చేస్తే ఆ పేషెంట్ తాలూకు ఫీజులో నుంచి కొంతమేర కమిషన్ సదరు ఆసుపత్రికి పంపుతున్నట్లు సమాచారం ఏదైనా అత్యవసరమైతే చేతులు ఎత్తేస్తూ పెద్దపెద్ద పట్టణాలకు రిపేరు చేస్తుండడంతో పలు ఆసుపత్రులపై ప్రజలు ఆసానం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు పట్టణంలో వెలుస్తున్న ఆసుపత్రులపై కొనసాగుతున్న ఆసుపత్రులపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలని పేదలకు వైద్యం అందేలా చూడాలని పలువురు కోరుతున్నారు.

## ఆస్పత్రుల్లో తనిఖీలు చేపడతాం
## బాన్సువాడ డివిజన్ ఇంచార్జ్ శిరీష

ప్రైవేట్ ఆస్పత్రులపై ఈ నెలలో తనిఖీలు చేపడతాం ఏదైనా ఉంటే పూర్తి స్థాయిలో విచారణ చేపడతామని బాన్సువాడయి డివిజన్ ఇంచార్జ్ శిరీష మేడం అన్నారు. ప్రైవేట్ ఆస్పత్రిలో ఫీజులు తదితర పూర్తి వివరాలు బోర్డుపై క్షుణ్ణంగా ఉండాలని పేర్కొన్నారు.

# అబ్జర్వర్‌తో కలిసి కౌంటింగ్ సెంటర్‌ను పరిశీలించిన కలెక్టర్, సీపీ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్



నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ఓట్ల లెక్కింపు కేంద్రమైన డిచ్పల్లిలోని సీఎంసీ కేంద్రాన్ని జనరల్ అబ్జర్వర్ ఎలిస్ వజ్ ఆర్ తో కలిసి కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్, ఇతర అధికారులు ఆదివారం సందర్శించారు. పార్లమెంటు నియోజకవర్గంలోని బోధన్, ఆర్మూర్, నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, బాల్కొండ, కోరుట్ల, జగిత్యాల అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా కౌంటింగ్ కోసం చేసిన ఏర్పాట్లను నిశితంగా పరిశీలన జరిపారు. పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపు కోసం ఏర్పాటు చేసిన కౌంటింగ్ హాల్ ను సందర్శించారు. ఆయా కౌంటింగ్ హాళ్లలో టేబుళ్లు, బారికేడ్లు, సిసి కెమెరాలు, స్ట్రాంగ్ రూంల వద్ద భద్రతా ఏర్పాట్లను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా ఓట్ల లెక్కింపు పక్కాగా జరిగేలా పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ సహాయ రిటర్నింగ్ అధికారులకు సూచించారు. నిర్ణీత సమయానికి ఓట్ల లెక్కింపు ప్రారంభించేందుకు వీలుగా అన్నివిధాలుగా సన్నద్ధమై ఉండాలన్నారు. ప్రతి కౌంటింగ్ టేబుల్ వద్ద నియోజకవర్గ వివరాలను తెలిపే ఫ్లెక్సీలను ఏర్పాటు చేయాలని, ముందుగా పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపును చేపట్టి సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. ఎలాంటి తప్పిదాలకు అవకాశం లేకుండా నిబంధనలను తు.చ తప్పకుండా పాటించాలని, పోస్టల్ బ్యాలెట్ ఓటు తిరస్కరణకు గురైతే అందుకు గల కారణాలను అభ్యర్థులు, వారి ఏజెంట్లకు స్పష్టంగా తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. ఈవీఎం ల ఓట్లను ఒక్కో రౌండ్ వారీగా జాగ్రత్తగా లెక్కిస్తూ, ప్రతి రౌండ్ కు ఏజెంట్ల సంతకాలు తీసుకోవాలని అన్నారు. ఓట్ల లెక్కింపు సమయంలో ఈవీఎంలలో ఏదైనా సాంకేతిక సమస్య తలెత్తితే సంబంధిత నిపుణులు వచ్చి సరిచేస్తారని, కౌంటింగ్ ప్రక్రియను యధాతథంగా కొనసాగించాలని తెలిపారు. కౌంటింగ్ విధుల్లో పాల్గొనే సిబ్బందితో పాటు, ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో వివిధ కార్యకలాపాల నిర్వహణ కోసం నియమించబడిన వారికి పాసులు అందించాలని, పాసు కలిగి ఉన్న వారినే కౌంటింగ్ సెంటర్ లోనికి అనుమతించాలని సూచించారు. అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేలా తుది ఏర్పాట్లను సరిచేసుకోవాలని, ఎలాంటి గందరగోళానికి తావులేకుండా పక్కాగా నిబంధనలను పాటిస్తూ, పారదర్శకంగా నిబద్ధతతో విధులు నిర్వర్తిస్తూ కౌంటింగ్ ప్రక్రియను సజావుగా పూర్తి చేయాలని హితవు పలికారు. ఎలాంటి అపశ్రుతులు తావు లేకుండా కౌంటింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ, అవసరమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశామని సీ.పీ కల్మేశ్వర్ అన్నారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నగరపాలక సంస్థ కమిషనర్ మకరంద్, ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల సహాయ రిటర్నింగ్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులున్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు**





టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా పాలనాధికారి రాజీవ్ గాంధీ హనుమంతు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. జిల్లాలో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగం ద్వారా విశదపరిచారు. పదేళ్లు పూర్తి చేసుకుని పదకొండవ సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భంగా ప్రభుత్వం అట్టహాసంగా నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాల్లో సబ్బండ వర్ణాలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్, డీసీసీబీ ఛైర్మన్ రమేష్ రెడ్డి, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ మకరందు, వివిధ శాఖల అధికారులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.

# అమరవీరుల త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రం

**60 ఏళ్ల తెలంగాణ ఆకాంక్ష నెరవేర్చిన ఘనత సోనియాగాంధీకే దక్కుతుంది**

**ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుని ఆదివారం ఇబ్రహీంపట్నం చెరువు కట్టపై ఉన్న అమరవీరుల స్థూపానికి ఘన నివాళులు అర్పించి వారి త్యాగాలను స్మరించుకున్న ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి.అనంతరం ఇబ్రహీంపట్నం నియోజికవర్గం క్యాంపు కార్యాలయం (ప్రజా భవన్) లో ఏర్పాటు చేసిన జాతీయ పతాక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని మువ్వన్నెల జాతీయ జెండాను ఎగురవేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, ఉద్యమకారులు,ఇబ్రహీంపట్నం నియోజికవర్గం ప్రజా ప్రతినిధులుకాంగ్రేస్ పార్టీ రాష్ట్ర జిల్లా మండల మున్సిపల్ నాయకులు పాల్గొనడం జరిగింది.

# అరుణాచల్ లో బిజెపి, సిక్కింలో ఎస్ కెఎం ఘన విజయం

అరుణాచల్ ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో బిజెపి ఘన విజయం దిశగా దూసుకుపోతోంది. మొత్తం 60 అసెంబ్లీ స్థానాల్లో ఇప్పటికే మేజిక్ ఫిగర్ 31 సీట్లను గెలుచుకుంది బిజెపి. ఇందులో పోలింగ్ కు ముందే 10 సీట్లు ఏకగ్రీవంగా గెలుపొందింది. మరో 14 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది. ఎన్ పిపి రెండు స్థానాల్లో.. పిపిఎ, ఇండిపెండెంట్ చెరో స్థానంలో విజయం సాధించారు. అరుణాచల్ లో బిజెపి మెజార్టీ స్థానాల్లో గెలుపొందనుంది. దీంతో బిజెపి అత్యధిక సీట్లు గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనుంది. ఇక, సిక్కిం అసెంబ్లీ ఎన్నికల్ల ఫలితాల్లో ఎస్ కెఎం విజయం సాధించింది. మొత్తం 32 స్థానాల్లో.. మేజిక్ ఫిగర్ 17 దాటి 18 సీట్లను ఎస్ కెఎం పార్టీ గెలుచుకుంది. మరో 13 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది. దీంతో ఆ పార్టీ అధినేత ప్రేమ్ సింగ్ తమాంగ్ మరోసారి సిఎంగా బాధ్యతలు చేపట్టానున్నారు. కాగా ఈ రెండు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ ఆదివారం ఉదయం 8 గంటలకు ప్రారంభమైంది. ప్రస్తుతం కౌంటింగ్ కొనసాగుతోంది. మధ్యాహ్నం 3గంటల ల్లోపు పూర్తి ఫలితాలు వచ్చే అవకాశం ఉంది.

# నిరుపేద మైనార్టీ కాంగ్రెస్ కార్యకర్తకు రూ.15 వేల ఆర్థిక సహాయం

**కాంగ్రెస్ నాయకుడు య లమంచిలి శ్రీనివాసరావు**

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం పోతంగల్ మండలం జల్లపల్లి ఫారంలో నిరుపేద కుటుంబానికి చెందిన షేక్ మహబూబ్ కుమార్తె అస్మా బేగం వివాహానికి హాజరై రూ.15000ల ఆర్థిక సహాయం అందించిన రాష్ట్ర ఎంపీటీసీల ఫోరం మాజీ అధ్యక్షులు యలమంచిలి శ్రీనివాస్ రావు వారితో పాటు దామరంచ సొసైటి చైర్మన్ కమలాకర్ రెడ్డి , ఇక్బాల్ భాయ్,ఎంపీటీసీ బక్క నారాయణ,వర్ని మండల ఉపాధ్యక్షులు రెడ్డి రాంబాబు,మొయినుద్దీన్, యశ్వంత్,అబ్దుల్లా, బాబీ, తస్లీమ్ ఖాన్, తోపాటు తదితర కాంగ్రెస్ పార్టీ కార్యకర్త లు, నాయకులు, పాల్గొన్నారు.

# జాతీయ జెండాను ఆవిష్కరించిన ఆర్డీవో రమేష్ రాథోడ్..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ



బాన్సువాడ ఆర్డిఓ కార్యాలయం ఆవరణలో బాన్సువాడ ఆర్డిఓ రమేష్ రాథోడ్ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పురస్కరించుకొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కొయ్యగుట్ట చౌరస్తా అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ ఉద్యమ సమయంలో వాడు చేసిన పోరాటాల స్ఫూర్తిని గుర్తు చేసుకున్నారు. తెలంగాణ అమరవీరుల ఉద్యమ ఫలితమే నేటి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిందని గుర్తు చేశారు. ఆయన వెంట అధికారులు ,అఖిలపక్ష పార్టీల నాయకులు, తెలంగాణ మలిదశ ఉద్యమ పోరం ప్రతినిధులు, తదితరులున్నారు.

## ప్రభుత్వ కార్యాలయాల్లో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా....


జూన్ 2 తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా పురస్కరించుకొని ఆదివారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు. వారు చేసిన త్యాగాలను నెమరవెసుకున్నారు. అమరులకు జోహార్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల ఉన్నతాధికారులు, ఆయా పార్టీల ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, తెలంగాణ ఉద్యమకారులు, అభిమానులు, సబ్బండ వర్ణాల ప్రజలు, తదితరులు ,పాల్గొన్నారు.

# అమర వీరుల త్యాగల పాలితమే తెలంగాణ రాష్ట్రం

**తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ దశాబ్ది ఉత్సవ వేడుకలు...**

**తెలంగాణ ప్రజల కలను సాకారం చేసిన**

**దేవత సోనియాగాంధీ... బండి రమేష్**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ దశాబ్ది ఉత్సవ వేడుకలు ఆదివారం కూకట్పల్లి నియోజకవర్గంలో ఘనంగా జరిగాయి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ అల్లాపూర్ మూసాపేట్ భరత్ నగర్ తదితర ప్రాంతాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు భరత్ నగర్ లో ఏర్పాటు చేసిన జాతిపిత గాంధీ తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటాలకు బండి రమేష్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సోనియా గాంధీ చిత్రపటానికి స్థానిక నాయకులతో కలిసి పాలాభిషేకం చేశారు కేక్ కట్ చేశారు ఎన్నో ఏండ్ల తెలంగాణ ప్రజల కలను సాకారం చేసిన దేవతగా సోనియాగాంధీని అభివర్ణించారు స్వయంకృషితో తెలంగాణ అని రంగాల్లో అభివృద్ధి చెందాలని ఈ సందర్భంగా రమేష్ ఆకాంక్షించారు. మూసాపేటలో చున్ను పాషా ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులకు దుప్పట్లు పంపిణీ చేశారు కార్యక్రమంలో నాయకులు సత్యం శ్రీరంగం, నాగిరెడ్డి, తూము వేణు ,కర్క పెంటయ్య, పుష్ప రెడ్డి ,విట్టల్ రెడ్డి, రేష్మ ,తూము సంతోష్ ,అశోక్, పాల్గొన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం, 03-06-2023



# అమరుల త్యాగఫలితమే తెలంగాణ రాష్ట్రం

**డోర్నకల్ నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్**



టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి





అమరుల త్యాగ ఫలితంగానే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సిద్ధించిందని డోర్నకల్ నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునిగంటి కమలాకర్అన్నారు. స్థానిక మండల కేంద్రంలో ని దాశరధి సెంటర్లో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని తెలంగాణ మహాకవులు దాశరధి కృష్ణమాచార్య, రంగాచార్య విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కమలాకర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన ఉద్యమంలో 1200మంది విద్యార్థి యువకులు బలిదానం చేయడం వల్లే ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించిందన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గుర్తించి కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు అంగీకరించి ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా సోనియా గాంధీకి కృతజ్ఞతలు తెలియజేస్తూ సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. తెలంగాణ దశమ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మాట్లాడుతూ అమరుల ఆశయ సాధన లక్ష్యంగా ముందుకు సాగుదామని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో భాగస్వాములైన ఉద్యమకారులైన ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మారబోయిన వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి సుదగాని నాగేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు బత్యం రమేష్, మండల మహిళా అధ్యక్షురాలు జంపాల శోభ, బానోత్ రవి, వెంకన్న, శ్రీను, జహంగీర్, శ్రీను కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్య క్రమాలు ఆహుతులను అలరింపజేశాయి. తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలను తమ కట్టూ, బొట్టు, ప్రత్యేక వేష ధారణలతో ఆవిష్కరింపజేశారు. చూడ చక్కని నృత్య ప్రదర్శనలతో జానపద కళ ఔన్నత్యాన్ని చాటారు .ఎవరికి వారు చిన్నారులు పోటాపోటీగా చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.కలెక్టర్ తో పాటు ప్రజా ప్రతినిధులు,అధికారులు ప్రదర్శనలు ముగిసిన అనంతరం చిన్నారులను వేదికపైకి ఆహ్వానించి అభినందిస్తూ ప్రోత్సహించారు.

## రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పండుగ గా జరుపుకోవడం హర్షనీయం

**స్నేహ సొసైటీ గవర్నింగ్ బాడీ మెంబర్ తాటి వీరేశం**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




ఎందరో ప్రాణ త్యాగం చేసిన ఫలితంగా సాధించుకున్న తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఒక పండుగ వాతావరణంలో జరుపుకోవడం హర్షనీయమని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ గవర్నమెంట్ బాడీ మెంబర్ తాటి వీరేశం అన్నారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మారుతి నగర్ లో గల స్నేహ సొసైటీలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఇందులో భాగంగా ముందుగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా వేడుకలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన వీరేశం మాట్లాడుతూ దశాబ్దాల తెలంగాణ స్వరాష్ట్ర ఆకాంక్ష నెరవేరి పది సంవత్సరాలు పూర్తి చేసుకోవడం యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సుదినం అన్నారు.సమాజంలో ఏదైనా సాధించాలంటే దానికి ముఖ్యంగా చదువు అవసరం ఉన్నారు.చదువుతోని ఏదైనా సాధించవచ్చని తెలిపారు.అదేవిధంగా దివ్యాంగులు సైతం ఆత్మస్థైర్యాన్ని కోల్పోకుండా బాగా చదువుకొని అనుకున్న లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం స్నేహ సొసైటీ సెక్రటరీ డాక్టర్ సూరి సిద్దయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను అర్హులైన దివ్యాంగులకు సైతం అందజేయాలని,దానికి తగిన అర్హత కలిగి ఉండాలని ఆయన తెలిపారు.ఇందులో భాగంగా ముఖ్యఅతిథిగా హాజరైన వీరేశం, వైస్ ప్రిన్సిపల్ పి.రాజేశ్వరి, ఉపాధ్యాయురాలు విమల, అకౌంటెంట్ సునీత,వెంకటలక్ష్మిలను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ ప్రిన్సిపల్ ఎస్. జ్యోతి, వైస్ ప్రిన్సిపల్ రాజేశ్వరి, మానసిక వికలాంగుల ప్రత్యేక పాఠశాల సిబ్బంది,విద్యార్థులు, అంధుల ప్రత్యేక పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## టీఎన్జీవోస్, ఎంప్లాయిస్ జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భాన్ని పురస్కరించుకొని టిఎన్జీవో జిల్లా కార్యా లయం ఆవరణలో ఎంప్లాయిస్ జేఏసీ జిల్లా చైర్మన్, టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు అలుక కిషన్ అధ్యక్షతన జాతీయ పథకాన్ని ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అనంతరం ఉద్యోగు లందరికీ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియ జేస్తూ. తొలి, మలి ఉద్యమంలో అసువులు బారిన వీరులను, వీరనారి మనులను స్మరించుకొని, స్వరాష్ట్ర సాధనకు కృషి చేసిన అధికార, ఉద్యోగ యంత్రాంగాన్ని, అన్ని వర్గాల ప్రజలను, త్యాగధనులను అభినందించారు.ప్రతి ఒక్కరూ బంగారు తెలంగాణలో భాగమై రాష్ట్ర అభివృద్ధికి తోడ్పాటును అందించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం లో కార్యదర్శి నేతికుంట శేఖర్, పోల శ్రీనివాస్, ఆకుల ప్రసాద్, చిట్టి నారాయణరెడ్డి,దేవి సింగ్,పురుషోత్తం, జాఫర్ హుస్సేన్, జాకీర్ హుస్సేన్, సత్యం, ఉమా కిరణ్,పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగాల ఫలితమే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**ఎల్ బి నగర్ జోనల్ కమిషనర్ ఎస్.పంకజ**



టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

అలుపెరుగని పోరాటాలు ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితంగానే తెలంగాణ స్వరాష్ట్రం కల సాకారం అయిందని ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ ఎస్.పంకజ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భాన్ని పురస్కరించుకొని ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ కార్యాలయంలో కమిషనర్ ఎస్.పంకజ జాతీయ పతాకాన్ని ఎగురవేసి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జరుపుకున్నారు. కార్యక్రమంలో ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడు కలను ఎడపల్లి మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. వివిధ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో, ప్రభుత్వ కార్యాలయాల్లో, గ్రామ పంచాయతీల్లో ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు మండల స్థాయి, గ్రామ స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరయ్యారు.పలు శాఖల కార్యాలయాల వద్ద తెలంగాణ తల్లి చిత్రపటాలకు పూలమాలలు వేసి జాతీయ జెండాలను ఆవిష్కరించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ శ్రీనివాస్, ఎంపీడీవో శంకర్, తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ ధన్వాల్, స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్సై వంశీకృష్ణ రెడ్డి, అలాగే మండల కేంద్రంలోని మంగల్పహాడ్ చౌరస్తాలో బిఆరెస్ పార్టీ అధ్యక్షుడు దేరెడి శ్రీరాం త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.మండలంలోని ఆయా గ్రామాల్లోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, సహకార సంఘాల వద్ద సొసైటీ చైర్మన్ లు, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఆయా గ్రామాల సెక్రెటరీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు జాతీయ జెండాలను ఆవిష్కరించి,తెలంగాణ రాష్ట్ర గీతాన్ని, జాతీయ గీతాన్ని ఆలపించారు.అలాగే తెలంగాణా అమర వీరులకు నివాళులు అర్పించారు.అనంతరం గ్రామస్తులకు అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు మిఠాయిలు పంపిణీ చేసి ఒకరికొకరు తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. దీంతో మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో పండగ వాతావరణం నెలకొంది.

## విచారణ కమిటీల పేర్లతో కాలయాపన చేయొద్దు

**అయ్యప్ప స్కానింగ్ సెంటర్ ను వెంటనే సీజ్ చేయాలి**

**ప్రైవేట్ హాస్పిటల్లను తనిఖీలు చేసి కఠినంగా చర్యలను తీసుకోవాలి**

**పర్మిషన్ లేని ప్రైవేట్ హాస్పిటల్స్, స్కానింగ్ సెంటర్లు లను సీజ్ చేయాలి**

**సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ హెచ్చరిక**




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని అయ్యప్ప స్కానింగ్ సెంటర్ లో జరిగిన ఘటనకు సంబంధించి ప్రభుత్వ అధికారులు విచారణ కమిటీల పేరుతో కాలయాపన చేయకుండా సంబంధిత ఆధారాలను పరిగణలోకి తీసుకొని వెంటనే అయ్యప్ప స్కానింగ్ సెంటర్ ను సీజ్ చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి నూర్జహాన్ హెచ్చరించారు.ఈ సందర్భంగా నిజామాబాద్ సిఐటియు జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు.అనంతరం నూర్జహాన్ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో పుట్టగొడుగుల్లాగా పుట్టుకొస్తున్న ప్రైవేట్ హాస్పిటల్స్, స్కానింగ్ సెంటర్లు వీటిపై ఇప్పటివరకు ప్రభుత్వంగాని హెల్త్ డిపార్ట్మెంట్ గాని తనిఖీలు చెయ్యలేదన్నారు.పర్మిషన్లు లేవు అందుకే ప్రవేట్ హాస్పిటల్స్ అన్నీ రియల్ ఎస్టేట్ వ్యాపారులుగా మారిపోవడం వల్ల ప్రజల ప్రాణాలకు విలువ లేకుండా పోయిందన్నారు. పేద ప్రజలకు జ్వరం వచ్చి దవాఖానకు పోతే ల్యాబ్ టెస్టులు,ఎక్రేలు,స్కానింగ్ పేర్లతో వేల రూపాయలు దోచుకుంటున్నారని ఆరోపించారు. అంతేకాకుండా రూ.50 లక్షలు ఫిక్స్ చెయ్యాలని డిమాండ్ చేస్తున్నారన్నారు.ఉన్నోడు వైద్యం చేయించుకుంటాడు లేనోడు ప్రాణం గాలిలో కలిసిపోతున్న పరిస్థితి నెలకొంటుంది అన్నారు. సర్కారు ప్రవేట్ హాస్పిటల్లో పై నిబంధన పెట్టి తనిఖీలు చేయాలన్నారు.విచ్చలవిడిగా నడుపుతున్న హాస్పిటల్ పై చర్యలను తీసుకోవాలని,పర్మిషన్ లేని హాస్పిటల్, స్కానింగ్ సెంటర్లను సీజ్ చేయాలని,రియల్ ఎస్టేట్ వ్యాపార దృష్టితో నడుపుతున్న స్కానింగ్ పేర్లతో నడుపుతున్న అయ్యప్ప స్కానింగ్ సెంటర్ ను వెంటనే సీజ్ చేయాలని,మహిళలు రోగం వచ్చి స్కానింగ్ కోసం వెళ్తే కీచకుడు ఆపరేటర్ ప్రశాంత్ కామంతో రహస్యంగా కెమెరాలను బిగించి అశ్లీల దృశ్యాలను చిత్రీకరించి ఫోన్ నెంబర్లను తీసుకొని మహిళల్ని బ్లాక్ మెయిల్ చేయడం ప్రారంభించాడన్నారు. ఈ కీచకుడిని కఠినంగా శిక్షించాలని,స్కానింగ్ మేనేజ్మెంట్ డాక్టర్ చంద్రశేఖర్ను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.కమిటీల పేర్లతో కాలయాపన చేయకుండా అయ్యప్ప స్కానింగ్ సెంటర్ను వెంటనే సీజ్ చేయాలని డిమాండ్ చేశారు.లేనిపక్షంలో పోరాటాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు శంకర్ గౌడ్,జిల్లా కోశాధికారి స్వర్ణ,జిల్లా ఉపాధ్యక్షుడు జంగం గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## భూ పోరాట గడ్డపై ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ కుంట్లూరు రెవిన్యూ పరిధిలోని రావి నారాయణరెడ్డి కాలనీ భూ పోరాట గడ్డపై సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందోజు రవీంద్ర చారి, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల యాదిరెడ్డి తో కలసి జాతీయ పతాకాన్ని, సిపిఐ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజల చిరకాల స్వప్నం స్వరాష్ట్ర సాధన ఒక్క రోజుతో నెరవేరలేదని,ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితం భాష కోసం అలుపెరుగని పోరాటాల ఫలితంగా తెలంగాణ స్వరాష్ట్రం సిద్ధించిందని వారు అన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ స్వరాష్ట్ర ఫలాలు ప్రతి గడపకు చేరినప్పుడే స్వరాష్ట్ర సాధనకు సార్ధకత ఏర్పడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్,ఏఐటియుసి నాయకులు, మాజీ కౌన్సిలర్ అజ్మీర్ హరి సింగ్ నాయక్, దిగ్గోజు వేణుగోపాల్,సైదులు, కేతరాజు నరసింహ,దాసరి ప్రసాద్,నారాయణ,కాటి అరుణ,చెంచేటి సుజాత, సుభద్ర, సిపిఐ పార్టీ శ్రేణులు, భూ పోరాటంలో పాల్గొంటున్న నిరుపేదలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆర్మూర్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆవిర్భావ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



భారతీయ జనతా పార్టీ ఆర్మూర్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీనియర్ నాయకుడు లోక భూపతి రెడ్డి,పెద్దోళ్ల గంగారెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఎగురవేసిన అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ఏర్పాటుకు భారతీయ జనతా పార్టీ ఎంతో సహకారాన్ని అందించిదని,తెలంగాణ ఉద్యమ పోరాటంలో పాల్గొన్న వీరుల త్యాగాలు మర్చిపోరాదని,తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కేంద్ర మద్దతు తప్పకుండా ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, పాల్గొన్నారు.

TIMES OF VARTHA (03-06-24)fff_times of varha main (13-2).qxd 6/3/2024 12:40 AM Page 5



## ఉద్యమకారుల బలిదానాలతో ఏర్పడిన రాష్ట్రంలో వారి ఆశయాలు నెరవేర్చడం లేదు

**బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల జగన్మోహన్ గౌడ్**

**నిజామాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో**

**ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జిల్లా కోర్టు ఆవరణంలో బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర ఆర్భా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగి దశాబ్ది ఉత్సవాలు నిర్వహించుకోవడం ఎందరో తెలంగాణ ఉ ద్యమకారుల బలిదానంతో ఏర్పడిన రాష్ట్రం వారి ఆశయాలను అనంతరం ఏర్పాటైన రాష్ట్ర ప్రభుత్వాలు నెరవేర్చడం లేదని, దశాబ్ది వేడుకల సందర్భంగానైన నిధులు, నీళ్లు, నియామకాలు సాధన కోసం రాష్ట్ర ప్రభుత్వాలు కృషి అమరవీరుల ఆశయాలను నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వసంతరావు సీనియర్ న్యాయవాదులు ఏం. గోవర్ధన్, రాజలింగం, మాణిక్ రాజు, వారేటి నారాయణ, విశ్వక్సేన్, శివాజీ బోస్లే, కిరణ్ కుమార్ గౌడ్, మాణిక్ రాజు, రత్నాకర్ రెడ్డి, వెంకటరమణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జిజి హెచ్ లో ఘనంగా తెలంగాణా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన**

**సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతీమ రాజ్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ





తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిజామాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతీమ రాజ్ జాతీయ జెండా ఆవిష్కరించి తెలంగాణ అమరవీరులకు నివాళులర్పించారు.అనంతరం డాక్టర్ ప్రతిమ రాజ్ మాట్లాడుతూ.గత పది సంవత్సరాలుగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపు కుంటున్నామని,ఇంకా వందేళ్లకు కూడా జరుపుకోవాలని,తెలంగాణ కోసం అమరులైన వీరులను స్మరించుకోవటం మన విద్యుక్తధర్మ అని సూచించారు.ఒక వ్యవస్థలో పనిచేస్తున్న అన్ని రకాల సిబ్బంది ఒక కుటుంబంలా కలిసి ఉండాలని, ఐక్యమత్యంతోనే అనేక విజయాలను సాధిస్తామని తెలిపారు.అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో అన్ని విభాగాల విభాగాధిపతులు,డాక్టర్ బాలరాజ్ డిప్యూటీ సూపరింటెండెంట్,సంతోష్ కుమార్ అసిస్టెంట్ డైరెక్టర్,రమాదేవి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, ఇతర వైద్యులు, నర్సింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాక్లూర్ మండలములో పదేండ్ల పండుగ

**మరవీరులకు నివాళులు.**



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్.

మాక్లూర్ మండల అన్నిగ్రామాలలోని పంచాయతీ,ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, ప్రజలు తెలంగాణ పదేండ్ల పండుగను ఘనంగా జరుపుకొన్నారు.ఈ సందర్భముగా మువ్వన్నెల జెండాను ఎగురవేసి, జాతీయగీతాన్ని ఆలపించారు.అనంతరం తెలంగాణా సాధన పోరాటంలో అశువులు బారిన అమరవీరుతు నివాళులు అర్పించారు. మండలములోని వివిధ గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో,పంచాయతీ స్పెషల్ ఆఫీసర్లు త్రిరంగ్ జెండా ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించి వందనం చేశారు.మాక్లూర్ పోలీస్ స్టేషన్ లో,ఎ ఎస్ ఐ గంగాధర్.మండల ప్రజాపరిషత్ కార్యాలయములో ఎంపీపీ మాస్తా ప్రభాకర్,తహసీల్దార్ కార్యాలయములో ఎం ఆర్ ఓ షబ్బీర్,కల్లడి గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో స్పెషల్ ఆఫీసర్,ఎండి ఓ, శ్రీమతి క్రాంతి,వ్యవసాయసహకారం సంఘం ఆవరణలో చైర్మెన్ బూరోళ్ల అశోక్, తెలంగాణ రాష్ట్రం సాధించుకొని,10 సంత్సరాలు పూర్తి చేసుకొని 11 వ సంవత్సరం లో అడుగుపెడుతున్న సందర్భముగా,తెలంగాణా సంబరాలు జరుపుకొన్నారు.ఈ సందర్భముగా వక్తలు మాట్లాడుతూ.ఎందరో అమరవీరుల త్యాగఫలం ఈ తెలంగాణా రాష్ట్రం,అని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రెట్రీలు మాజీ సర్పంచులు.ఆర్ఐషఫీ డిటి ఎపి ఎం ఓంకార్, వివిధ శాఖల అధికారులు,పాల్గొన్నారు.

# మంత్రులతో బంధుత్వం, మిత్రుత్వమే ఉపకులపతి పదవికి ప్రధమ అర్హతనా?

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



జవ్వాజి దిలీప్, పరిశోధక విద్యార్థి,
7801009838...

విద్య జీవితం కోసం, జీవితం దేశం కోసం అనే నానుడి ఎక్కువగా వినిపిస్తున్న ఈ రోజుల్లో భావి తరాలను ముఖ్యంగా దేశ భవిష్యత్తును నిర్మాణం చేయాల్సిన గురుతర భాధ్యత విశ్వ విద్యాలయాల కేంద్రంగానే భోధించబడుతూ ఉండేది.అయితే ఈ విశ్వ విద్యాలయాల కేంద్రంగానే వందల రోజుల కోద్ది ఉద్యమాలు జరిగి, వేలాది మంది విద్యార్థి నాయకులు, మేధావుల మీద, లక్షలాది పోలీసు కేసులు పెట్టిన తర్వాత, దాదాపుగా 1200 మంది విద్యార్థుల ఆత్మ బలిదానాల అనంతరం తెలంగాణ రాష్ట్రం సాకారం అయింది. అయితే ఇదంతా సాకారం చేయటానికి తమ అస్థిత్వాన్ని తాకట్టు పెట్టిన విశ్వ విద్యాలయాల పరిస్థితి అయితే అత్యంత దయనీయంగా మారుతూ వస్తున్నది. 2014 రాష్ట్రం వచ్చిన నాటి నుండి మొదలు, గడిచిన పదేండ్లలో విశ్వ విద్యాలయాల పై ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపుతూనే వస్తున్నది. ప్రభుత్వ సవతి తల్లి ప్రేమ కారణం గా విశ్వవిద్యాల యాల్లో అటెండర్ పోస్ట్ మొదలుకొని అధ్యాపక పోస్టు వరకు ఒక్క పోస్టు కూడా నింపింది ఏమి లేదు, అనా పైస నిధులను కూడా ఇచ్చిందే లేదు.దీని కారణంగా విశ్వ విద్యాలయాలు నానాటికి వివక్షకు గురవుతూ వస్తున్నాయి. ఇవి చాలవన్నట్లు గా "మూలిగే నక్క మీద తాటి పండు పడ్డట్లు" ప్రభుత్వ విశ్వ విద్యాలయాలను నిర్లకం చేస్తూనే మరోపక్క ప్రైవేట్ విశ్వ విద్యాలయాలకు అనుమతులూ మంజూరు చేసి గత ప్రభుత్వం విద్యారంగాన్ని భ్రష్టు పట్టించింది. ఇవి చాలవన్నట్లుగా మార్పు కావాలి - కాంగ్రెస్ రావాలి అనే నినాదంతో అధికారంలో కోచ్చిన అనుముల రేవంత్ రెడ్డి సర్కారు, సైతం ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను గాలికోదిలేసినట్లుగా కనిపి స్తున్నది. ఒక ప్రక్క ఉ పకులపతుల ఎంపిక ప్రక్రియ నిష్పక్ష పాత్రంగా చేస్తామని, బుర్ర వెంకటేశం, ఐఏఎస్ మీడియా ముఖంగా పదే పదే చెబుతున్నప్పటికి, ప్రభుత్వ చర్యలు లు మాత్రం నామ కూత్రంగానే కనిపిస్తున్నాయి. ఎందుకనగా ఉన్నత విద్యా మండలి వైస్ ఛైర్మెన్ వెంకట రమణ డిప్యూటేషన్ గడువు హెచ్ సీ యు నియమ నిబంధనల ప్రకారం ముగిసినప్పటికి వారు ఇంకా అదే పదవిలోనే కొనసాగుతున్నారు. వీరే బాసర విశ్వ విద్యాలయానికి సైతం ఉపకులపతి గా ఉన్నారు. వారు కనీసం బాసర విద్యార్థుల సమస్యలు పరిష్కరించి న్యాయం చేసారా అంటే అది ప్రశ్నార్థకమే. కావున బుర్ర వెంకటేశం సైతం తమ చుట్టు ఉన్న ఉన్నత విద్యా మండలి అధికారుల చర్యలను సైతం గమనిం చాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ విషయాలన్నిం టినీ గమనిస్తున్న తెలంగాణ సమాజం ఉపకులపతుల ఎంపిక ప్రక్రియ నిష్పక్షపాతంగా, రాజకీయ జోక్యం లేకుండా జరుగుతాయని నమ్మడం లేదు.ఇప్పటికే విశ్వ విద్యాలయాల్లో బాసర ఐఐటి ల వ్యవస్థ అంతంత మాత్రం గానే ఉంది. ఐఐటి బాసరలోదకి విశ్వ విద్యాలయాతో పదే పదే గోడవలు జరిగాం ఐ. వెంకట రమణ బాసర విద్యారుల అవసరాలను పట్టించ ుకోకుండా, బుర్ర వెంకటేశం చుట్టే తిరగటం చూస్తుంటే, అవేవే తప్పుడు సంకేతాలు పంపిస్తున్నట్లుగా ఉందని తెలంగాణ సభ్య సమాజం అభిప్రాయ పడుతున్నది. ఉపకుల పతుల ఎంపిక ప్రక్రియలో జరుగుతున్న లోపాయి కారి ఒప్పందాలు, ఈ బుర్రవెంకటేశం దృష్టికి వచ్చాయా, ప్రభుత్వం దృష్టిలో ఉ న్నాయా, ముఖ్యమంత్రి కి తెలుసా అనే విషయాన్ని సైతం ముందుగా భహిర్గత పర్చాలి. ఉపకులపతుల ఎంపిక అనేది, అకడమిక్స లో నిష్ణాతులుగా ఉండి, ప్రొఫెసర్ గా పదేళ్ళ అనుభవం ఉంది మంచి పాలనా దక్షుడై ఉండి, సామాన్య బీద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల భాధలను అర్థం చేసుకోని, విద్యా బుద్ధులను నేర్పె విధంగా, ఇప్పటికే దివాళ తీసి అనాధలుగా మారిన తెలంగాణ రాష్ట్ర విశ్వ విద్యాలయాల రూపు రేఖలు మార్చె పాలనా దక్షత కలిగిన వారయి ఉ ండాలి.అయితే మనరాష్టంలో కోలువు దీరిన ప్రభుత్వం, ప్రభుత్వ పెద్దల తీరు ఇందుకు భిన్నగా ఉంది. ప్రభుతంతో ర్యాటిపై అన్నని ఆ వ్యకి ఒకప్రభుత్వ సాంకేతిక విశ్వ విద్యాలయానికి ఏ విధంగా అర్హుడు. . సదరు వ్యక్తి ఇప్పటికీ సదరు మంత్రి బంధువులకు 50 కోట్లు ఇచ్చేసారని విశ్వ విద్యాలయంలో చర్చ జరుగుతుంది. ఇష్టారాజ్యంగా చేస్తున్న పనుల కారణంగా, విశ్వ విద్యాలయంలో అధికార, ధన, లోపాయ్ని కార, కుల ఒప్పందాలకు లొంగకుండా, విద్యాపరమైన విషయాలలో ఉత్తములకు, పాలనా పరమైన విషయాలలో నిష్ణాతులకీ, పాలనా దక్షత కలిగిన వారికి, ప్రొఫెసర్ గా పదేళ్ళ అనుభవం ఉన్న వారికి ఉపకులపతులుగా అవకాశం కల్పించి, తెలంగాణ రాష్ట్రంలోని అన్ని విశ్వ విద్యాలయాలను అభివృద్ధి చేయాలని, తద్వారా తెలంగాణ విద్యార్థి లోకం మన్ననలను పొందలని విద్యార్థి సమాజం కోరుకుంటుంది, హితవు పలుకుతుంది..

## 3 జోన్లుగా తెలంగాణ

(మొదటి పేజీ తరువాయి)..

రైతు బాగుంటే రాష్ట్రం పచ్చగా ఉంటుందని విశ్వసించే ప్రభుత్వం ఇది. గతంలో రైతుకు ఉచిత విద్యుత్, రుణమాఫీ చేసిన చరిత్ర మాది. ఆ ట్రాక్ రికార్డును ప్రజా ప్రభుత్వం కొనసాగిస్తోంది. రైతుకు ఆర్థిక సాయం పథకంలో భాగంగా 69 లక్షల మందికి చెప్పిన మాట ప్రకారం రూ.7,500 కోట్లు వారి ఖాతాల్లో జమ చేశాం. ఇటీవల అకాల వర్షాలతో పంట నష్టం జరిగితే ఎకరాకు 10 వేల రూపాయలు పరిహారం ఇచ్చాం. ధాన్యం సేకరణ కోసం 7,245 కేంద్రాలు తెరిచాం. ఎలాంటి షరతులు లేకుండా తడిసిన ధాన్యం కొంటున్నాం. తరుగు విషయంలో రైతు నష్టపోకుండా చూస్తున్నాం. నకిలీ విత్తనాలపై ఉక్కుపాదం మోపాం.

**గ్రీన్ తెలంగాణ..**

స్వల్పకాలిక ఆలోచనలు కాదు.. దీర్ఘ కాలిక ప్రణాళికలతో భవిష్యత్ కు పునాదులు వేస్తున్నాం. మొత్తం తెలంగాణకు 'గ్రీన్ తెలంగాణ 2050 మాస్టర్ ప్లాన్' తయారు చేస్తున్నాం. రాష్ట్రాన్ని మూడు జోన్లుగా విభజిస్తున్నాం. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలో ఉన్న ప్రాంతం అర్బన్ తెలంగాణ, ఔటర్ రింగ్ రోడ్డు నుండి రీజినల్ రింగ్ రోడ్డు మధ్య ప్రాంతం సబ్ అర్బన్ తెలంగాణ, రీజినల్ రింగ్ రోడ్డు నుండి తెలంగాణ రాష్ట్ర సరిహద్దుల వరకు ఉన్నది గ్రామీణ తెలంగాణగా నిర్ధారించాం. మూడు జోన్లలో ఎక్కడ ఎలాంటి అభివృద్ధి జరగాలి.. ఎక్కడ ఏ రకమైన మౌలిక సదుపాయాల కల్పన జరగాలన్నది ఈ మెగా ప్రణాళికలో విస్పష్టంగా ప్రకటిస్తాం.

**మూసీ సుందరీకరణ..**

మూసీ సుందరీకరణ పథకం ద్వారా పరివాహక ప్రాంతాన్ని ఉపాధి కల్పన జోన్గా తీర్చిదిద్దబోతున్నాం. దీని కోసం ఇప్పటికే వెయ్యి కోట్ల రూపాయలు కేటాయించాం. హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ ను ఈ పథకం మరోస్థాయికి తీసుకువెళ్లుతుందనడంలో సందేహం లేదు. పర్యాటకం, ఆర్థికం, పర్యావరణం ఈ మూడు కోణాలు ఇందులో ఉన్నాయి.

## ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బోధన్ పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఆదివారం బోధన్ పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ అంబదాస్ రాజేశ్వర్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ గంగాధర్, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్ పర్సన్ తూము పద్మ ల చేతుల మీదుగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం గావించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో అమరుల త్యాగాల ఫలితం నేటి తెలంగాణ రాష్ట్రమని, పోరాడి సాధించుకున్న తెలంగాణను అందరూ కలిసికట్టుగా అభివృద్ధి చేసుకుందామని కోరారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి పది సంవత్సరాలు పూర్తి చేసుకుని 11వ సంవత్సరంలో అడుగిడుతున్న సందర్భంగా బోధన్ పట్టణ, రాష్ట్ర ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరులైన వీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. గంజ్ కమాన్ దగ్గర ఉన్న తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాలలు వేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పాషా, మున్సిపల్ కౌన్సిలర్లు తూము శరత్ రెడ్డి, జావిద్, కొండ పద్మ, అబ్దుల్లా, నాయకులు దాము, గంగాధర్ గౌడ్, తలారి నవీన్, మున్సిపల్ ఏఈ లు శ్రీనివాస్, శివకృష్ణ, సిబ్బంది, పాల్గొన్నారు.

## పోలీస్ శాఖలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా సి.పి క్యాంప్ కార్యాలయంలో నిజామాబాద్ పోలీస్ కమీషనర్ కల్మేశ్వర్ సింగెనవార్ జాతీయ జెండాను ఎగురవేశారు.అంతకుముందు వినాయక్ నగర్ లోని అమరవీరుల స్తూపం వద్ద అమరవీరులకు ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం సిబ్బందికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా పోలీస్ కార్యాలయంలో అదనపు పోలీస్ కమీషనర్ (అడ్మిన్ ) బి.కోటేశ్వర రావు జాతీయ జెండాను ఎగురవేశారు. ఎ.ఆర్ హెడ్ క్వార్టర్స్ లో అదనపు డి.సి.పి (ఎ.ఆర్ )డి.శంకర్ నాయక్ జాతీయ జెండాను ఎగురవేశారు. డి.ఐ.జి జోన్ క్యాంప్ కార్యాలయంలో మేనేజర్ టి. రాజప్రసాద్ జాతీయ జెండాను ఎగుర వేశారు.

# విద్యుత్ శాఖ ఉద్యోగులకు ప్రశంస పత్రాలు



**ముఖ్య అతిథిగా హాజరై బహూకరించిన**

**సిఎండి వరుణ్ రెడ్డి**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఎన్పీడీసీఎల్ సిఎండి కే. వరుణ్ రెడ్డి చేతుల మీదుగా కంపెనీ స్థాయిలో ఉ త్తమ ప్రతిభ కనబరిచిన ఇంజనీర్స్ కు ప్రశంస పత్రాలు, జ్ఞాపికలు బహుకరించారు. ఇందులో భాగంగా పట్టణ ప్రాంతంలో కంపెనీ స్థాయిలో గంగా శేఖర్ ఏఈ సుభాష్ నగర్, గ్రామీణ ప్రాంతంలో కంపెనీ స్థాయిలో నాయిని కృష్ణ ఏఈ కోటగిరి ప్రథమ స్థానంలో నిలిచారు. పట్టణ ప్రాంతంలో ఉత్తమ సబ్ డివిజన్ కంపెనీ స్థాయిలో ఉత్తమ ఏ డి ఈ గా తోట రాజశేఖర్ ఎడి ఈ టౌన్ 2 నిజాంబాద్ రెండవ స్థానంలో, గ్రామీణ ప్రాంత సబ్ డివిజన్ కంపెనీ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సుహాసిని ఏడి ఈ నవీపేట్ రెండవ స్థానంలో, రవీందర్ రాపల్లి ఎస్ ఈ ఆపరేషన్ నిజాంబాద్ కంపెనీ స్థాయిలో మూడవ స్థానంలో నిలిచారు. విద్యుత్ భవన్ ఆవరణలో జరిగిన తెలంగాణ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ ఉత్సవాలలో వరంగల్ కంపెనీ ఆఫీసులో ఉదయం కే. వరుణ్ రెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రము, జ్ఞాపికను బహుకరించారు. అదేవిధంగా ఉత్తమ లైన్మెన్లు చంద్రకాంత్ బోధన్ టౌన్ వన్, శివకుమార్ ఆలూర్ ఆర్మూర్, ఉత్తమ మహిళ ఉద్యోగి ఆర్. సుమిత ఏ ఈ డి టు నిజాంబాద్, ఉత్తమ ఇంజనీర్ రాజేందర్ ఏ ఈ బర్తిపూర్ కు ప్రశంస పత్రాలు అందజేశారు.

TIMES OF VARTHA (03-06-24)fff_times of varha main (13-2).qxd 6/3/2024 12:40 AM Page 6



## చిత్స పొందుతూ వ్యక్తి మృతి



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్.

మాక్లూర్ మండల మాణికబండార్ గ్రామానికి చెందిన వ్యక్తి, చికిత్స పొందుతూ మృతి చెందాడు. మాక్లూర్ ఎఎస్ఐ గంగాధర్ తెలిపిన ప్రకారం వివరాలు ఇలాయున్నాయి.మానిక్ బండార్ గ్రామానికి చెందిన గుండారం సుమన్,తండ్రి లక్ష్మన్,వయస్సు 43 సంవత్సరాలు.ఆర్థిక సమస్యలతో జీవితం పై విరక్తిచెంది, గతనెల 27-05- 2024 రోజు సాయంత్రం 6-40ని.లకు మానిక్ బండార్ కల్లుబట్టి దగ్గర,గుర్తు తెలియని పురుగులమందు తాగి బాధపడుతుండగా,అక్కడ యున్న కొందరు,మృతుని కిటుంబానికి ఈ విషయం తెలియజేయటముతో,కుటుంబసభ్యులు నిజామాబాద్ జనరల్ ఆసుపత్రికి తీసుకువెళ్లారు. వెంటనేమెరుగైన చికిత్సని మిత్తం నిజామాబాదులోని విష్ణు ఆసుపత్రికి తరలించారు.అక్కడ ఖర్చు ఎక్కువని,మరల 28- 05బి 2024 రోజు సాయంత్రం, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించారు. అప్పడి నుండి చికిత్స పొందుతూ, 02 -06 -2024 ఉదయం 9-00 గంటలకు మృతి చెందాడని మాక్లూర్ ఎఎస్ ఐ గంగాధం తెలిపారు.దీనిపై మృతుని భార్య గుండారం మానస పిర్యాదుమేరకు, కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.

## శేరీ సతీష్ రెడ్డి గాలి బాలాజీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### సోనియా గాంధీ చోరవతోనే తెలంగాణ రాష్ట్రం

### అమరుల త్యాగఫలితమే తెలంగాణ



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

ఏఐసిసి జాతీయ నాయకురాలు సోనియా గాంధీ చోరవతోనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం గా ఆవిర్భవించిందని,ఆమె రుణం తీర్చుకోలేనీదని కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి గాలి బాలాజీ అన్నారు.తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భం గా కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని కెపిహెచ్బి రాజీవ్ గాంధీ సర్కిల్,రమ్య గ్రౌండ్, టెంపుల్ బస్ స్టాప్, బాలాజీ నగర్ గాంధీ విగ్రహం,బాలాజీ నగర్ విజయదుర్గ హెూటల్ దగ్గర సతీష్ రెడ్డి హాజరై జాతీయ జెండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా సతీష్ రెడ్డి,గాలి బాలాజీ గ మాట్లాడుతూ.అమరుల త్యాగ ఫలితంగానే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సిద్ధించిందని సతీష్ రెడ్డి అన్నారు. సోనియా సోనియా గాంధీతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఇస్తే కాంగ్రెస్ పార్టీ నష్టపోతుందని తెలిసి, యువకుల బలిదానాలను ఆపడానికి ప్రత్యేక రాష్ట్రం ఇచ్చారని గుర్తు చేశారు.తెలంగాణ యావత్ ఆమెకు రుణపడి ఉండాలన్నారు. తెలంగాణ ప్రజలు సోనియాగాంధీని ఎల్లవేళలా గుర్తించుకుంటారని అన్నారు.అమరుల ఆశయ సాధన లక్ష్యంగా ముందుకు సాగుదామని ఆయన పిలుపునిచ్చారు.తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గుర్తించి కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు అంగీ కరించిందన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో భాగస్వాములైన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కూకట్పల్లి కెపిహెచ్బి డివిజన్లో రాజీవ్ గాంధీ సర్కిల్ వద్ద రమ్య గ్రౌండ్ వద్ద టెంపుల్ బస్ స్టాప్ రోడ్ నెంబర్ వన్ గాంధీ స్టాచు బాలాజీ నగర్ డివిజన్ విజయ దుర్గ హెూటల్ నందు జాతీయ జెండాను ఎగరవేసి శుభాకాంక్షలు తెలియజేసుకోవడం జరిగింది. తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ కి రాష్ట్ర అభివృద్ధి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని వర్గాలు అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ పది సంవత్సరాలు ముగించుకొని 11 సంవత్సరంలో అడుగు పెడుతున్న తెలంగాణ రాష్ట్రానికి యంగ్ డైనమిక్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభివృద్ధి ప్రదాతగా నిలవాలని కోరుకుంటూ.ఈ కార్యక్రమము కూకట్పల్లి ఇంచార్జ్ బండి రమేష్ గారు ఆధ్వర్యంలో,టిపిసిసి గాలి బాలాజీ, కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్ కుమార్,రాజపుత్ గారు,వర్కింగ్ ప్రెసిడెంట్ అరవింద్ రెడ్డి,మహిళా అధ్యక్షురాలు పొన్నం రజిత, కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు సంధ్యమ్మ ,బండి సుధా ప్రకాష్,యూత్ కాంగ్రెస్ సునీల్ యాదవ్,దళిత రత్న మేకల మైకల్, పొడుగు అప్పారావు,ఫణీంద్ర,నితీష్ గౌడ్, నల్లికాంత్ ,లుంగీ రాజు, రాజేష్ గౌడ్, బచ్చు మల్ళీ, పి ఆర్ నాయుడు, వనజ ,అరవింద, సుందరి,బాబ్జి కుమార్, రేణుక పద్మజ ,రాజు ముదిరాజ్, పొన్నం సాయి గౌడ్, గోపాల్ చౌదరి, శేషగిరి నాయుడు, టైగర్ రాజేష్, వెంకటేశ్వరరావు, జహంగీర్ పాష, జితిన్, రాజు,పాల్గొన్నారు...

## పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ పై సమస్యలుంటే పిర్యాదు చేయవచ్చు

### మెదక్ ,నర్సాపూర్ నియోజకవర్గాల

### కౌంటింగ్ అబ్జర్వర్ సమన్ జిత్ సెన్ గుప్త

### సంగారెడ్డి , పటాన్చెరు కౌంటింగ్ అబ్జర్వర్ వి.ఎం ప్రజాపతి



టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

పార్లమెంటు ఎన్నికల కౌంటింగ్ పై సమస్యలుంటే నేరుగా ప్రజలు,ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలు పిర్యాదు చేయవచ్చున్నారు. ఈ నెల 4 వ తేదీన జరిగే పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ పై మెదక్ ,నర్సాపూర్ నియోజకవర్గాల ప్రజలు సమస్యలుంటే నేరుగా కలెక్టర్ కార్యాలయ గెస్ట్ హౌస్ సూట్ నంబర్ 2 లో ఉన్న కౌంటింగ్ అబ్జర్వర్ సమన్ జీత్ సెన్ గుప్త కు పిర్యాదు చేయవచ్చని లేదా ఫోన్ నంబర్ 7815906368 లో కూడా పిర్యాదులు చేయవచ్చని ,సంగారెడ్డి , పటాన్చేరు నియోజకవర్గాల ప్రజలు కౌంటింగ్ అబ్జర్వర్ వి. ఎం ప్రజాపతి కి నేరుగా ఐ డీ హెూ సి మెదక్ సూట్ నంబర్ 3 లో పిర్యాదులు చేయవచ్చని లేదా 7815905679 కు ఫోన్ కూడా సంప్రదించవచ్చని, సాధారణ పరిశీలకులు సమీర్ మాధవ్ కురుకోటి ఐ డి ఓ సి సూట్ నెంబర్ 1 లో నేరుగా సంప్రదించి ఫిర్యాదులు చేయవచ్చని లేదా ఫోన్ నంబర్ 9652875704 లో సంప్రదించవచ్చని వారు ఆదివారం వేరు వేరు ప్రకటనలో తెలిపారు.

### ఆత్మ బలిదానాలు ఆపడంతో పాటు ప్రజల ఆకాంక్ష మేరకు

# సోనియాగాంధీ తెలంగాణ ప్రకటించారు

### తెలంగాణ ఉద్యమంలో పోరాటం ఒకరిది..

### ఫలితాలు అనుభవించింది మరొకరు

### తెలంగాణ సాధించుకున్న ఉద్దేశాన్ని పూర్తి చేయడం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

### జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



తెలంగాణ రాష్ట్రం సాధించుకొని 10 సంవత్సరాలు పూర్తి చేసుకుని 11వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా కాంగ్రెస్ భవన్ వద్ద జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మానాల మోహన్ రెడ్డి జిల్లా ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేసుకోవడానికి దశాబ్దాలుగా పోరాటం చేసి తొలి మలి దశ ఉద్యమాలలో ఎంతోమంది యువకులు ఆత్మబలిదానాలు చేసుకుంటే, ఆ ఆత్మ బలిదానాలు ఆగాలని సోనియా గాంధీ తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చారని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రజల ఆకాంక్ష మేరకు తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియా గాంధీకి జిల్లా కాంగ్రెస్ పక్షాన, నిజామాబాద్ జిల్లా ప్రజలందరి పక్షాన ధన్యవాదాలు తెలిపారు. అంతేకాకుండా తెలంగాణ ఉద్యమంలో పోరాటం చేసింది ఒకరైతే తెలంగాణ వచ్చిన తర్వాత దాని ఫలితాలను అనుభవించింది మరొకరని, గడిచిన 10 సంవత్సరాలలో అమరవీరుల త్యాగాలను గుర్తించకుండా వారి త్యాగాలను నిర్వీర్యం చేసిన వారికి బుద్ధి చెబుతూ డిసెంబర్ 3వ తేదీన తెలంగాణ ప్రజలు అమరవీరుల ఆత్మలు శాంతించే విధంగా అమరవీరులు కోరుకున్న తెలంగాణ సహకారం అయ్యే విధంగా కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇవ్వడం జరిగిందని, కచ్చితంగా యువకులు ఎందుకోసమైతే ఆత్మ బలిదానాలు చేసుకున్నారో, ఏ తెలంగాణ కోరుకున్నారో అది కాంగ్రెస్ పార్టీ వల్ల సాధ్యమవుతుందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్ర గీతం ఐన జయ జయహే తెలంగాణ గీతాన్ని రాష్ట్ర ప్రజలందరికీ అంకితం చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, మంత్రివర్గ సభ్యులు అందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.స్వరాష్ట్రంలో ఒకే కుటుంబం ఫలితాలను అనుభవించింది.. టౌన్ ప్రెసిడెంట్ కేశవేణు ఈ సందర్భంగా నగర కాంగ్రెస్ అధ్యక్షులు కేశ వేణు మాట్లాడుతూ నగర ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ ఎంతోమంది యువకులు ఆత్మ బలిదానాల వల్ల తెలంగాణ సహకారం అయ్యిందని కానీ తెలంగాణ వచ్చిన తర్వాత కేవలం ఒక్క కుటుంబం మాత్రమే దాని ఫలితాలను అనుభవించిందని దానిని గమనించిన రాష్ట్ర ప్రజలు బుద్ధి చెప్పడం జరిగిందని, తెలంగాణ అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ వాళ్ళనే సాధ్యమవుతుందని కేశ వేణు అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముప్పా గంగారెడ్డి, ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు వేణు రాజ్, సేవాదళ్ అధ్యక్షుడు సంతోష్, మాజీ పీసీసీ కార్యదర్శి రాం భూపాల్, ఈసా, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మటం రేవతి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ప్రీతం, ఎస్సీ సెల్ వినయ్, ఎస్టీ సెల్ సుభాష్ జాదవ్, రామ కృష్ణ, మోపాల్ అధ్యక్షుడు సాయిరెడ్డి, సుజాత గాజుల, ఉష పోల, చంద్రకళ, విజయ లక్ష్మి, ప్రమోద్, మహేందర్, శుభం, శోభన్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు జిల్లా ఉద్యమకారులకు ఆహ్వానం




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

హైదరాబాద్ లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు నిజామాబాద్ జిల్లా నుంచి రాష్ట్ర సాధన ఉద్యమకారులు బయలుదేరి వెళ్లారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆహ్వానం మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించే ఈ వేడుకలకు ఉద్యమ నాయకుడు గైని గంగారాం తో పాటు ఆదే ప్రవీణ్ కుమార్, కోనేరు సాయికుమార్, పంతులు భాను, కొత్తూరు శివరామకృష్ణ, జొన్న సురేష్ బయలుదేరి వెళ్లారు.

## కౌంటింగ్ సిబ్బంది రెండవ రాండమైజేషన్ పూర్తి

### జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్.రాహుల్ రాజ్

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్



సాధారణ ఎన్నికల పరిశీలకులు సమీర్ మాధవ్ కురుకోటి, మెదక్ ,నర్సాపూర్ కౌంటింగ్ అబ్జర్వర్ సమాన్ జిత్ సేన్ గుప్త, పటాన్చెరు, సంగారెడ్డి కౌంటింగ్ అబ్జర్వర్ ప్రజాపతి సమక్షంలో రెండవ రాండ మైజేషన్ పూర్తిచేశమన్నారు.ఈనెల 4 తేదీన జరిగే పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ కు అవసరమైన సిబ్బంది రెండవ రాండమైజేషన్ పూర్తి చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ రాహుల్ రాజ్ చెప్పారు.అదివారం జిల్లా కలెక్టరేట్ ఛాంబర్ లో సాధారణ ఎన్నికల పరిశిలకులు, కౌంటింగ్ అబ్జర్వర్ల సమక్షంలో సంబంధించిన 7 నియోజక వర్గాల కౌంటింగ్ సిబ్బంది,పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ సిబ్బందిని రెండవ రండమైజెషన్ నిర్వహించి కౌంటింగ్ సూపర్ వైజర్స్, కౌంటింగ్ అసిస్టెంట్స్, మైక్రో అబ్జర్వర్స్ సిబ్బందిని కేటాయించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు , మెదక్ ఆర్డీవో రమాదేవి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ సారథులు సాహితీవేత్తలే



### ప్రజల పక్షాన పోరాడడం వారి లక్షణం

### తెలంగాణ పునర్నిర్మాణంలో, అభివృద్ధిలో కవులు, రచయితల పాత్ర కీలకం

### తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ వి. శంకర్

### హరిదా ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కల్చరల్

ఉద్యమాలను నిర్మించి, ప్రజలను మమేకం చేసి విజయ తీరాలను చేర్చేది కవిత్వం అని తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ వి. శంకర్ అన్నారు. హరిదా రచయితల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కేర్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల సభలో ఆయన మాట్లాడారు. తెలంగాణ ఉద్యమ కాలంలో, తెలంగాణ పునర్నిర్మాణంలో, తెలంగాణ అభివృద్ధిలో కవులు, రచయితల పాత్ర కీలకంగా ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవ పురస్కారాన్ని అందుకున్న జేఏసీ చైర్మన్ మోరేశ్వర్ భాస్కర్ కు అందజేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. హరిదా రచయితల సంఘం ఉద్యమకారులను గుర్తించి గౌరవించడం అభినందనీయమని తెలిపారు. ఉద్యమ కాలంలో భాస్కర్ చేసిన కృషి ప్రణాళిక బద్ధంగా ఉద్యమకారులను ముందుకు నడిపించిన తెలియజేశారు. గల్లీ నుంచి ఢిల్లీ దాకా భాస్కర్ పాల్గొన్న అనేక సందర్భాలు ఆదర్శనీయమన్నారు. సభకు అధ్యక్షత వహించిన ఘనపురం దేవేందర్ మాట్లాడుతూ ఉద్యమ కాలంలో కవిత్వం ప్రశ్నలాగా పోరాడితే ఉద్యమానంతరం లక్షణాలతో వర్ధిల్లుతుందని రెండిటి లక్ష్యం ప్రజా చైతన్యమైనని అన్నారు. గౌరవ అతిథిగా పాల్గొన్న ప్రముఖ కవి సిహెచ్ ప్రకాష్ మాట్లాడుతూ ఉద్యమ కాలంలో నిజామాబాద్ జిల్లా నిప్పు కనికల విశ్రమించిందని అన్నారు. మరో గౌరవ అతిథి పంచ రెడ్డి లక్ష్మణ మాట్లాడుతూ 1969 ఉద్యమం చూపిన బాటలో బలిదశ ఉద్యమం విజయం సాధించిందని అన్నారు. తనకు హరిదార చేతుల సంఘం అందించిన పురస్కారం మొత్తం తెలంగాణ ఉద్యమకారుల అందరికీ దక్కిన గౌరవంగా భావిస్తున్నానని, ఉద్యమ ఫలాలు ప్రజల ఒడిలోకి చేరే దాకా తమ పోరాటం ఆగదని మోరీశ్వర్ భాస్కర్ అన్నారు. అదేవిధంగా డాక్టర్ మద్దుకూరి సాయిబాబు రచించిన కథ “అనుపమానం అన్నదానం” ఆవిష్కరణ జరిగింది. ఇందులో భాగంగా మంచి కవిత్వం శీర్షికన 30 మంది కవులు, కవయిత్రులు తమ కవితలను వినిపించారు. ఈ కార్యక్రమంలో నరాల సుధాకర్, తిరుమల శ్రీనివాస్ ఆర్య, డాక్టర్ కాసర్ల నరేష్ రావు, కంకణాల రాజేశ్వర్, అన్యం పద్మజా రెడ్డి, రేణుక, మఠం సుజాత, దారం గంగాధర్, తొగర్ల సురేష్, దైవసాని కైలాస్, నాగం సాయిలు, పురం శంకర్, వేణుగోపాల్, ప్రవీణ్, తెలంగాణ ఉద్యమకారుడు నజీర్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు..

### 60 ఏళ్ళ స్వరాష్ట్ర కల, ప్రజల చిరకాల స్వప్నం నెరవేరిన రోజు.... జగదీశ్వర్ గౌడ్

### అమర వీరులకు నివాళులు,నియోజకవర్గంలో ె ంపరెపలాడిన జాతీయ జెండా..



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

శేరింగంపల్లి నియోజకవర్గ పరిధిలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్.వివేకానంద నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు కూకట్పల్లి డివిజన్ హనుమాన్ నగర్ నందు నియోజకవర్గ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు తో కలిసి డివిజన్ అధ్యక్షులు, నాయకులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని త్రివర్ణాన్ని పతకాన్ని ఎగురవేసిన తరువాత తెలంగాణ అమరవీరులకు తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నియోజకవర్గ ఇంచార్జ జగదీశ్వర్ గౌడ్ తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం ఏ.రేవంత్ రెడ్డి సారథ్యంలోని రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా ముఖ్య మంత్రి తీర్చిదిద్దుతున్నారని అన్నారు.ప్రజల అవసరాలు ఆకాంక్షలకు అను గుణంగా ఆయన పాలన సాగుతున్నదని సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగు తున్నాయని, రాష్ట్రంలో ప్రజాపాలన దిశగా ముఖ్యమంత్రి,మంత్రులు,నాయకులు కృషి చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ పెద్దలు,కంటెస్టెడ్ కార్పొరేటర్లు,డివిజన్ అధ్యక్షులు,డివిజన్ ఇన్చార్జులు,మైనారిటీ సోదరులు,మహిళా సోదరీమణులు,యువ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,ఎన్ ఎస్‌యుఐ నాయకులు,సేవాదళ్ నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు....

## సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం సందర్శించిన శ్రీ మంజూర్ అహ్మద్ ఖాద్రి.

### కౌంటింగ్ ఏర్పాట్లను వివరించిన ఏ.ఆర్.ఓ ఎస్.పంకజ



టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

తెలంగాణ లోక్ సభ 2024 ఎన్నికలకు సంబంధించి మల్కాజ్ గిరి పార్లమెంటరీ నియోజకవర్గం పరిధిలోని ఎల్బీనగర్ అసెంబ్లీ సెగ్మెంట్ ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబంధించి ఏర్పాట్లను పరిశీలించేందుకు ఆదివారం కౌంటింగ్ అబ్జర్వర్ శ్రీ మంజూర్ అహ్మద్ ఖాద్రి సరూర్ నగర్ ఇండోర్ స్టేడియం ను సందర్శించడం జరిగింది.ఈ సందర్భంగా ఈ నెల 4 న ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబంధించిన ఏర్పాట్ల వివరాలను అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి ఎస్ పంకజ,ఇతర నోడల్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఏఆర్ఓ పంకజ మాట్లాడుతూ మల్కాజ్ గిరి పార్లమెంటరీ నియోజకవర్గం ఎల్బీనగర్ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో మొత్తం 571 పోలింగ్ బూత్ లు ఉన్నాయని, ఓట్ల లెక్కింపు ప్రక్రియ కొరకు 28 టేబుల్స్ ఏర్పాటు చేశామని, 21 రౌండ్లలో ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తవుతుందన్నారు. ప్రతి టేబుల్ కు ఒక కౌంటింగ్ సూపర్వైజర్, కౌంటింగ్ అసిస్టెంట్, మైక్రో అబ్జర్వర్ ఉంటారని, కౌంటింగ్ హాల్లో మొత్తం 24 సీసీ కెమెరాలు అమర్చడం జరిగిందని, కౌంటింగ్ సిబ్బందికి రెండు విడతల శిక్షణ పూర్తి నేడు కౌంటింగ్ సిబ్బంది రాండమైజేషన్ జరుగుతుందని ఏఆర్ఓ పంకజ కౌంటింగ్ అబ్జర్వర్ శ్రీ మంజూర్ అహ్మద్ ఖాద్రి కి వివరించారు..

## ఓట్ల లెక్కింపు కు సర్వం సిద్ధం..

### మెదక్ జిల్లా ఎన్నికల అధికారి/కలెక్టర్ రాహుల్ రాజ్

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్



మంగళవారం జరిగే ఓట్ల లెక్కింపు కు సర్వం సిద్ధం చేసినట్లు మెదక్ జిల్లా ఎన్నికల అధికారి/కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.ఈ సందర్భం గా జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ సిబ్బందికి మూడవ రాండమైజేషన్ మంగళవారం ఉ.5 గం.లకు అబ్జర్వర్లు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారుల సమక్షం లో నిర్వహించడం జరుగుతుందని, సోమవారం రెండవ దఫా శిక్షణ అందజేయడం జరుగుతుం దని, కౌంటింగ్ సూపర్వైజర్లు కౌంటింగ్ అసిస్టెంట్లు మైక్రో అబ్జర్వర్లకు కౌంటింగ్ ప్రక్రియపై ముందే శిక్షణ ఇచ్చామని అన్నారు.మెదక్, నర్సాపూర్, సిద్దిపేట్ దుబ్బాక గజ్వేల్ నియోజకవర్గాలకు సంబంధించి కౌంటింగ్ హాల్ లను బి. వి. ఆర్. ఐ టి కాలేజ్ నర్సాపూర్ లో, సంగారెడ్డి పటాన్ చెరువు, నియోజకవర్గాలు సంబంధించి ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ కళాశాల నందు కౌంటింగ్ ప్రక్రియ కొనసాగుతుందని, పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ ఆడిటోరియం లో ఉంటుందన్నారు.ఇప్పటికే పటిష్ట ఏర్పాట్లు చేయడం జరిగిందని, కౌంటింగ్ హాల్ యందు సీసీ కెమెరాలను అమర్చడం జరిగిందని తెలిపారు.జిల్లా పరిధి లోని మెదక్ -14 టేబుల్స్,20 రౌండ్ లు, నర్సాపూర్ 14 టేబుల్స్ -22 రౌండ్స్, సిద్దిపేట్ 14 టేబుల్స్ -20 రౌండ్లు,దుబ్బాక -14 టేబుల్స్ 19,రౌండ్స్,గజ్వేల్ -15 టేబుల్స్ ,22 రౌండ్స్,పటాన్ చెరు- 18 టేబుల్స్ ,23 రౌండ్స్,సంగారెడ్డి 14 టేబుల్స్ ,21 రౌండ్స్,పోస్టల్ బ్యాలెట్ 18 టేబుల్స్,2 రౌండ్స్,మొత్తం 103 టేబుల్స్,పోస్టల్ బ్యాలెట్ 2 రౌండ్లలో లెక్కింపు జరుగుతుందని ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## రాష్ట్ర సాధన ఉద్యమంలో అమరవీరుల త్యాగాలు మరువలేనివి

### తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల్లో అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ప్రాణ త్యాగాలు చేసిన అమరవీరుల త్యాగాలు మరువలేనివని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఇందూర్ స్థానిక ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా ముందుగా వినాయక్ నగర్ లో గల అమరవీరుల స్థూపానికి ఘన నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జాతీయ పథక ఆవిష్కరణలో పాల్గొని గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ధన్పాల్ మాట్లాడుతు రాష్ట్ర ప్రజలందరికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతు ప్రతేక తెలంగాణ కోసం తొలి దశ, మలిదశ తెలంగాణ ఉద్యమంలో ప్రతేక తెలంగాణ రాష్ట్ర సాధనలో ఎందరో అసువులు బాసిన అమరవీరుల త్యాగాలు మరువలేనివని, ఆ వీరులను కన్న వీర వనితలకు పాదాభివందనాలు తెలియజేసారు. ప్రతేక తెలంగాణ రాష్ట్రం వస్తే మన బతుకులు బాగుపడతాయి, మన తల రాతలు మారుతాయి అని నిరుద్యోగులు, రైతన్నలు ఉరితాళ్లకు ఎలాడాల్సిన పరిస్థితి ఉండదని ఆయన అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదంతో కలలు కని ఎంతో మంది వీరులు శ్రీకాంత చారి, పోలీస్ కిష్టయ్య లాంటి అమరవీరుల ప్రాణాలు త్యాగం చేస్తే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని,తెలంగాణ బిడ్డల ప్రాణాలు పోతుంటే వారి కన్న తల్లి తండ్రుల కడుపు కోత చూడలేక తెలంగాణ చిన్నమ్మగా పిలుచుకునే దివంగత కేంద్రమంత్రి సుష్మాస్వరాజ్.. ఇంకొక్కరు కూడా తెలంగాణ కోసం బలి కావొద్దని, రాబోయే ప్రతేక తెలంగాణ రాష్ట్రాన్ని చూడాలంటే బ్రతికి ఉండాలని పార్లమెంట్ లో తెలంగాణ గళాన్ని వినిపించి బిజెపి పూర్తి మద్దతు పలికిందన్నారు. అమరుల త్యాగాల మీద గద్దె నెక్కిన గత ప్రభుత్వం 10 ఏళ్ళు తెలంగాణను దోచుకుందని, వచ్చిన తెలంగాణాలో కూడా నిరుద్యోగుల, రైతన్నల ఆత్మహత్యలు చూశామని, అమరుల కుటుంబానికి ఇంటికో ఉద్యోగం అని, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అని చెప్పి అమరుల త్యాగలను మరిచి ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారన్నారు.ఆనాడు తెలంగాణ ఉద్యమన్ని అణచివేయాలని తెలంగాణ కాంగ్రెస్ నాయకులు ఆంధ్ర నాయకులతో కుమ్మక్కై మన బిడ్డల పైనే దాడి చేయడం, ఉద్యమంలో మన బిడ్డల ప్రాణాలు పోతుంటే గోడ మీద పిల్లిలా వ్యవహరించిన కాంగ్రెస్ నాయకులు పదవులే ముఖ్యం అన్నట్లు వ్యవహరించి రాష్ట్ర అవతారణలో వారు చేసింది సూన్యం అన్నారు. మన రేవంత్ అన్న ఆనాడు బలి దేవత సోనియమ్మ అని నేడు ఆ బలి దేవతను ఆహ్వానించాడని నిజంగా ఆమె చేతుల మీదుగా నివాళులు అర్పిస్తే అమరుల ఆత్మలు గోషించేవి అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం కూడా మేనిఫెస్టోలో పెట్టిన విదంగా అమరుల త్యాగాలను గుర్తించి వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం,డబుల్ బెడ్ రూమ్ ఇచ్చి వారి కుటుంబాలను అన్నివిధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్య్ర కమంలో బిజెపి కార్పొరేటర్లు, జిల్లా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు






### జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

మెదక్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఆవరణలో ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ రాహుల్ రాజ్ ను పోలీసులు గౌరవ వందనంతో జిల్లా యంత్రాంగం తరపున ఘన స్వాగతం పలికారు.అనంతరం కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తెలంగాణ ఆవిర్భావ వేడుకల సందర్భంగా రాష్ట్ర సాధన పోరాటాలలో అమరులైన వారందరిని స్మరించుకుంటూ,తన ప్రసంగంలో కలెక్టర్ వివరించారు.ఈ వేడుకల్లో జిల్లా ఎస్పీ బాలస్వామి అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అడిషనల్ ఎస్పీ మహేందర్ డీఎస్పీ, రాజేష్ , ఆర్డీవో రమాదేవి డిఆర్ఓ పద్మశ్రీ, వివిధ శాఖల అధికారులు, పుర ప్రముఖులు పాల్గొన్నారు.తెలంగాణ అమరవీరులకు శ్రద్ధాంజలి ఘటించిన కలెక్టర్ రాష్ట్ర అవతరణ దినోత్సవం పురస్కరించుకుని ఆదివారం మెదక్ జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన తెలంగాణ అమరవీరుల స్మారక స్థూపం వద్ద కలెక్టర్ రాహుల్ రాజ్, తదితరులు పూల మాలలు వేసి అమర వీరులను శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వారు తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ సాధించిన ఘనతను నలుదిక్కులా చాటేలా, ప్రత్యేక రాష్ట్రం ద్వారా ప్రజల జీవితంలో వచ్చిన మార్పు తెలియజేసేలా ఘనంగా రాష్ట్ర దశాబ్ది వేడుకలను నిర్వహించు కుంటున్నందుకు సంతోషిస్తున్నానని పేర్కొన్నారు. తెలంగాణ ఏర్పాటు ప్రాముఖ్యతను రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి పల్లెల్లో వివరిస్తూ ఉద్యమకారులు ఉద్యమంలో కీలక పాత్ర పోషించడం, ఎందరో మహానుభావుల ప్రాణ త్యాగాల ఫలితంగా దశాబ్దాల కల నెరవేరిందని గుర్తు చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సాధించిన ప్రగతిని గుర్తు చేసుకుంటూ పదో వసంతంలోకి అడుగుపెట్టిన చారిత్రక సందర్భంలో రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా చేసుకోవాలని ప్రభుత్వం నిర్ణయించిందని వివరించారు.ఈ సందర్భంగా రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులకు నివాళులర్పించారు. మెదక్ జిల్లాను అన్ని రంగాల్లో, అభివృద్ధి పథంలో ముందు ఉంచాలని కోరుతూ, నిరంతరం ప్రజల్లో అవగాహన పెంపొందిస్తూ ప్రజలను చైతన్యపరచడంలో తమవంతు సహకారం అందిస్తున్న ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల కు మరోసారి తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.వివిధ శాఖల ఉన్నతాధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - వలిగొండ

మండల వ్యాప్తంగా గ్రామ గ్రామాన ఆదివారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి నూతి రమేష్ రాజు, పోలీస్ స్టేషన్లో ఎస్సై మహేందర్,వివిధ కార్యాల యాలలో ఆయా అధికారులు,కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి,బిజెపి పార్టీ ఆధ్వర్యంలో మండల పార్టీ అధ్యక్షులు బొల్ల సుదర్శన్ లు జాతీయ పథకాలను ఎగురవేసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.అనంతరం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి వాకిటి పద్మా ఆనంతరెడ్డి, వైస్ ఎంపిపి బాతరాజు ఉమా బాలనర్సింహ పిఎసిఎస్ చైర్మన్ సురకంటి వెంకట్ రెడ్డి ఎంపిటిసిలు పలుసం రమేష్,కుందారపు యశోద కొము రయ్య, పల్లెర్ల భాగ్యమ్మ రాజు,సామ రాంరెడ్డి,కో ఆప్షన్ సభ్యులు షేక్ రసూల్ ఎంపీడీవో జితేందర్ రెడ్డి కరుణాకర్ రెడ్డి వివిధ శాఖల అధికారులు మాజీ సర్పంచ్ బొల్ల లలిత నాయకులు తుమ్మల యుగేందర్ రెడ్డి,బొల్ల శ్రీనివాస్,పబ్బు ఉపేందర్ బోస్,అయిటిపాముల రవీంద్ర,బత్తిని లింగయ్య, సహదేవ, చిలుగూరి సత్తిరెడ్డి,పి రాములు,ఏర్పుల వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆవిర్భావ ఆకాంక్షలు నెరవేరాలి

### ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ ఏ.ప్రదీప్

### అడిషనల్ జూనియర్స్ సివిల్ జడ్జి ఎస్.చందనాలు పిలుపు



టైమ్స్ ఆఫ్ వార్త - వలిగొండ

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా రామన్నపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో ఆదివారం జండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జ్ ఏ ప్రదీప్ ఎస్ చందనాలు మాట్లాడుతూ జుడిషరీ వ్యవస్థలో పేద ప్రజలకు అందుబాటులో ఉన్న న్యాయ సహాయాన్ని న్యాయ సలహాలని పేద ప్రజలందరూ ఉపయోగించుకోవాలని వారు అన్నారు . తెలంగాణ ఆవిర్భావ ఆకాంక్షలు నెరవేరాలని ఆ దిశగా ప్రభుత్వాలు ప్రయత్నాలు చేస్తాయని వారు ఆకాంక్షించారు. తెలంగాణ రాష్ట్రంలో విద్యా వైద్యం పేదలకు అందే విధంగా ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటుందని వైద్యం పేదలకు అందుబాటులోకి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమానికి భార్ ప్రెసిడెంట్ ఎండి మజీద్ అధ్యక్షత వహించగా సీనియర్ న్యాయవాదులు యాపాల కృష్ణారెడ్డి, కంపాటి యాదగిరి, నరేంద్రరావు ,కేమ రామదాసు ,లింగయ్య, మామిడి వెంకట్ రెడ్డి, సత్తయ్య , శ్రవణ్, కుమార్, బాతరాజు అశోక్, కుమార్ ఏళ్ల శ్రీశైలం బర్ల డేవిడ్ దినేష్ స్వామి రమేష్ పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

### - ప్రభుత్వ కార్యాలయాల్లో జెండాలు ఎగరవేసిన ఆయా శాఖల అధికారులు

టైమ్స్ అఫ్ వార్త - చంద్రుగొండ



10వ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఆదివారం చంద్రుగొండ మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు.రెవెన్యూ కార్యాలయంలో తహశీల్దార్ బి సంధ్యారాణి ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ బానోత్ పార్వతి,పోలీస్ స్టేషన్ లో సబ్ ఇన్స్ స్పెక్టర్ మాచినేని రవి, చంద్రుగొండ పంచాయతీ కార్యాలయంలో ఎంపీడీవో బి అశోక్,బెండలాపాడు గ్రామపంచాయతీలో స్పెషల్ ఆఫీసర్ డిప్యూటీ తహశీల్దార్ ఎల్ ప్రసన్న, సిడిపిఓ కార్యాలయంలో సిడిపిఓ నిర్మల జ్యోతి, ఫారెస్ట్ రేంజ్ కార్యాలయంలో ఫారెస్ట్ రేంజర్ సిహెచ్ ఎల్లయ్య,మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారిని డాక్టర్ కనకం తనూజా,పశువైద్యశాలలో డాక్టర్ సీతారాం, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ఆయా స్పెషల్ ఆఫీసర్లు,జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్రం కోసం అమరులైన అమరవీరులకు ఘనంగా నివాళులర్పించారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066


జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
03-06-2023


# అమరుల త్యాగఫలితమే ప్రత్యేక తెలంగాణ

## రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జెండా ఆవిష్కరణ

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి నిజాంపేట్





మెదక్ జిల్లా నిజాంపేట మండలం నస్కల్ గ్రామంలో గల జడ్.పి.హెచ్.ఎస్ హైస్కూల్లో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ హెచ్ఎం వి.సత్యం రెడ్డి మరియు స్కూల్ స్టాఫ్.ఏఏపిసి చైర్పర్సన్ వడ్ల సుమలత ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈరోజు రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు.అక్కడ ఉన్న ప్రైమర్ స్కూల్ ఎంపీపీ ఎస్ నస్కల్ ప్రధానోపాధ్యాయురాలు సాగరిక ఎంపీపీ ఎస్ నస్కల్ హరిజనవాడ ప్రధానోపాధ్యాయులు ఎల్లయ్య ఉపాధ్యాయులు రజని,బాలకిషన్,మన్మథ, సంధ్య,రాజయ్య. అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ హేమలత,సుమలత పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ కార్యాలయంలో జాతీయ పతాకం ఆవిష్కరణ



టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి బైండ్ల లక్ష్మణ్

మెదక్ జిల్లా హవేలీ ఘనపూర్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయం వద్ద తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ హవేలి ఘనపూర్ మండల అధ్యక్షుడు ఈర్ల రంజిత్ రెడ్డి గారు జాతీయ పతాక ఆవిష్కరణ చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో బిజెపి మెదక్ జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి ఎక్కలదేవి శ్రీపాల్ గారు మెదక్ జిల్లా కిసాన్ మోర్చా నాయకులు వెంకట్ గారు మండల కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు కిష్టయ్య గారు బూత్ అధ్యక్షులు వేణు, సుభాష్, లింగం,విష్ణువర్ధన్ రెడ్డి,సుభాష్,ప్రవీణ్ గారు బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిజామాబాద్ జిల్లా భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.పార్టీ జిల్లా అధ్యక్షుడు కులచారి దినేష్ కుమార్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముందుగా రాష్ట్ర సాధన ఉద్యమంలో తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించాలని గళం విప్పిన సుష్మ స్వరాజ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్య నారాయణ గుప్త, పోతన్ కర్ లక్ష్మీనారాయణ,మాస్టర్ శంకర్,సాదుల సాయి వర్ధన్,రషీద్ పాల్గొన్నారు.

## ఆవిర్భావ వేడుకలకు అంతరాయం



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

సింగరేణి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహిస్తున్న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు తీవ్ర గాలి, వాన లు అంతరాయం కలిగించాయి. పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో ఆవిర్భావ ఉత్సవాల్లో భాగంగా సింగరేణి ఏరియా యాజమాన్యం పలు స్టాల్స్ ను సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేయగా, ఉదయం నిర్వహించిన వేడుకల్లో వాటిని ఏరియా జిఎం ఏ మనోహర్ స్టాల్స్ ను ప్రారంభించారు. కాగా ఆదివారం మధ్యాహ్నం వేచిన తీవ్ర గాలులకు స్టాల్స్ అన్ని నేలమట్టమయ్యాయి. దీంతో సాయంత్రం నిర్వహించాల్సిన కార్యక్రమాలకు అంతరాయం ఏర్పడింది. ఈ సందర్భంగా సింగరేణి అధికారులు మాట్లాడుతూ, స్టాల్స్ ఏర్పాటు చేయడం వీలుకాని పక్షంలో సాంస్కృతక కార్యక్రమాలు యధావిధిగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

### ఎంపీపీ పూస బాలమణిబాల నర్సయ్య

టైమ్స్ ఆఫ్ వార్త (జూన్ 2) వలిగొండ :



అమరుల త్యాగ ఫలితంగానే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సిద్ధించిందని రామన్నపేట ఎంపీపీ పూస బాలమణి బాల నర్సయ్య అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన ఉద్యమంలో 1200మంది విద్యార్థి యువకులు బలిదానం చేయడం వల్లే ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించిందన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గుర్తించి కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు అంగీకరించి ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా ఎంపీపీ సోనియమ్మకు కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక సివిల్ కోర్టులో జడ్జి ప్రదీప్,తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ లాల్ బహుదూర్, ఉపాధి హామీ కార్యాలయంలో జడ్పిటిసి పున్న లక్ష్మి జగన్మోహన్, సర్కిల్ కార్యాలయం సిఐ వెంకటేశ్వర్లు, పోలీస్ స్టేషన్ లో ఎస్సై మల్లయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పున్న లక్ష్మీజగన్,ఎంపీడీవో యాకూబ్ నాయక్, వైసీపీ నాగటి ఉపేందర్, ఎంపీటీసీ సభ్యులు ఎండి రెహాన్, గొరిగె నర్సింహ,వనం హర్షిని చంద్రశేఖర్, మాడూరి జ్యోతి, ఏనుగు పుష్ప, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, గంగుల రాజిరెడ్డి, పూస బాలకిషన్, గుత్తా నర్సిరెడ్డి, మేడి రవిచంద్ర, ఎండి జమీరుద్దీన్, వనం చంద్రశేఖర్, పెద్దగోని వెంకటేశం, గర్దాసు సురేష్, పబ్బు రమేష్,గోదాసు భాస్కర్, నల్ల వెంకటరెడ్డి, సాల్వేరు లింగం, పబ్బు మచ్చేందర్, కేస సందీప్, పాల్గొన్నారు.సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం రామన్నపేట,జూన్ 2 తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ ఏ కారణమని ఎంపీపీ బాలామణి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని స్థానిక సుభాష్ సెంటర్లో సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం మాట్లాడారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షను గుర్తించిన సోనియా గాంధీ, ప్రజల అధిష్టాన్ని గౌరవిస్తూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీకి తెలంగాణ ప్రజలు రుణపడి ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పున్న లక్ష్మీ జగన్, గంగుల రాజిరెడ్డి, పూస బాలకిషన్, గుత్తా నర్సిరెడ్డి, మేడి రవిచంద్ర, ఎంపీటీసీ సభ్యులు ఎండి రెహాన్, వనం హర్షిని చంద్రశేఖర్, మాడూరి జ్యోతి, ఏనుగు పుష్ప, ఎండి జమీరుద్దీన్, వనం చంద్రశేఖర్, పెద్దగోని వెంకటేశం, గర్దాసు సురేష్, పబ్బు రమేష్, గోదాసు భాస్కర్, నల్ల వెంకటరెడ్డి, సాల్వేరు లింగం, పబ్బు మచ్చేందర్, కేస సందీప్, తదితరులు పాల్గొన్నారు. బడుగు వెంకటయ్య ఆశయాలను కొనసాగిస్తాం సిపిఐ కార్యదర్శి ఊట్కూరి నరసింహ రామన్నపేట, జూన్ 2 : ప్రజల కోసం అనునిత్యం పరితపిస్తూ ఎందరికో వెలుగులు నింపిన వీరుడు ఎర్రజెండా ముద్దుబిడ్డ, తెలంగాణ సాయుధ పోరాట యోధులు అమరజీవి కామ్రేడ్ బడుగు వెంకటయ్య అని సీపీఐ మండల కార్యదర్శి ఊట్కూరి నరసింహ అన్నారు. బడుగు వెంకటయ్య 18వ వర్ధంతి సందర్భంగా ఆదివారం సిపిఐ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి అరుణాంజలి ఘటించారు. వెంకటయ్య ఆశయాలను కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి శివరాత్రి సమ్మయ్య, సీనియర్ నాయకులు బాలగోని మల్లయ్య, ఊట్కూరి భగవంతు, రచ్చ యాదగిరి, ఊట్కూరి కృష్ణ, ఊట్కూరి జంగయ్య, గంగాపురం వెంకటయ్య, ఐలాపురం నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## భర్తపై బెంగతో భార్య మృతి

టైమ్స్ ఆఫ్ వార్త - మోతె

కోదాడ మోతె భర్త పై బెంగతో భార్య మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని పెద రాజు తండా గ్రామం లో చోటు చేసుకుంది ఏ యస్ ఐ తోగరు సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని పెద రాజు తండా గ్రామానికి చెందిన బాణోతు రంగమ్మ వయస్సు 80 సంవత్సరాల గత నెల 5 వ తేదిన భర్త మరణించడం తో భర్త లేక పోవడంతో జీవితం మీద విరక్తి తో చెరువులో దూకి మృతి చెందినట్లు మృతురాలి కొడుకు హంస్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు

## కుటుంబ కలహాలతో వ్యక్తి మృతి

టైమ్స్ ఆఫ్ వార్త - మోతె



కోదాడ మోతె కుటుంబ కలహాలతో వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం రాత్రి చోటు చేసుకుంది ఏ యస్ ఐ తొగరు సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని నేరడవాయి గ్రామ పంచాయితీ గొల్ల గూడెం ఆవాస గ్రామానికి చెందిన పెరుగు మహేష్ వయస్సు 32 సంవత్సరాల భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు భార్య భర్తల మధ్య వివాదం కారణంగా పొలానికి కొట్టే కుబొట్ అనే క్రిమి సంహారక మందు త్రాగి మృతి చెందినట్లు మృతుని భార్య రమాదేవి పిర్యాదు మేరకు కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.

## కొబ్బరి చెట్టు పైనుండి పడి వ్యక్తి మృతి

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

మాక్లూర్ మండల గంగరమంద శివారులో (గాలిబ్ నగర్ దగ్గర )కొబ్బరి చెట్టుపై నుండిపడి వ్యకి మృతిచెందాడు. స్థానికులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలాయున్నాయి నందిపేట్ మండలము జోజిపేట్ గ్రామానికి చెందిన చేటూరి కామయ్య.తండ్రి కిష్టయ్య.వయస్సు 46 సంవత్సరాలు. మృతుడు గంగరమంద గ్రామానికి క చెందిన గంగోని చినభూమయ్య పంటభూమిలోగల 40 ఫీట్లు పొడ వున్న కొబ్బరి చెట్టు,కొబ్బర కాయలు కోయటానికి చెట్టు ఎక్కి ప్రమాదవషత్తు కాలి జారీ క్రిందపడి,అక్కడికి అక్కడనే మృతి చెందాడని స్థానికులు తెలిపారు.పూర్తి తెలియాల్సి యున్నది

## బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల సంబురాలు





టైమ్స్ ఆఫ్ వార్త - వలిగొండ :

ఇటీవల జరిగిన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి నవీన్ కుమార్ రెడ్డి ఘన విజయం సాధించడంతో ఆదివారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేసి సంబురాలు ఘనంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి పలుసం రమేష్,మోటే నర్సింహా మాజీ మండల పార్టీ అధ్యక్షులు డేగల పాండు యాదవ్, పట్టణ అధ్యక్షులు ఎండి అప్రోస్ పిఎసిఎస్ డైరెక్టర్ కొమిరెల్లి సంజీవరెడ్డి, బిసి సెల్ మండల అధ్యక్షులు అయిటిపాముల ప్రభాకర్, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు ఎడవెల్లి శాంతి కుమార్, నాయకులు కాసుల పెద్దులు,బలుగూరి నరేష్ రెడ్డి,ఈతాప నర్సింహా,నాగేల్లి యాదగిరి,పోలేపాక సత్యనారాయణ,పల్లెర్ల రామచంద్రు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఆదివారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి,మిఠాయిలు పంచి పెట్టి,ఘనంగా వేడుకలు నిర్వహించారు. పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ నిలిగొండ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు మున్సిపల్ ప్రత్యేక అధికారి వి గణపతి ముఖ్యఅతిథిగా హాజరై,జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. మీ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ఏ రాజేందర్, ఇంజనీర్ ఎం సుమతి, అసిస్టెంట్ ఇంజనీర్ ఏ అచ్యుత్, సిబ్బంది వి శ్యాంసుందర్, వి ప్రవీణ్, ఎంఏ సమీర్, తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని 9వ వార్డులో వార్డ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, కాంగ్రెస్ నేత మంద తిరుమల్ రెడ్డి ఆద్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర ఆవిర్భావ వేడుకలకు మాజీ ఎమ్మెల్యే, మాజీ ప్రభుత్వ విప్ నల్లాల ఓదెలు, జిల్లా జడ్పీ చైర్ పర్సన్ నల్లాల భాగ్యలక్ష్మి లు ముఖ్య అతిథులుగా హాజరై, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం కాంగ్రెస్ అధినేత్రి సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గుడ్ల రమేష్, పైడిమల్ల నర్సింగ్, కాంపెల్లి సమ్మయ్య, పుల్లూరి లక్ష్మణ్, ఎర్ర రాజు, నామిని ముత్తయ్య, రాయబారపు కిరణ్, ఇషాక్, జావిద్, మహంత్ అర్జున్, బత్తుల సరిత, సమత, స్రవంతి తదితరులు పాల్గొన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని టిబిజికెఎస్ కార్యాలయం వద్ద నిర్వహించిన రాష్ట్ర ఆవిర్భావ వేడుకలో భాగంగా పార్టీ పట్టణ అధ్యక్షుడు జె రవీందర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్, టిబిజికెఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళ, యువజన, విద్యార్థి, సోషల్ మీడియా నాయకులు తదితరులు పాల్గొన్నారు.కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని మార్కెట్లో కల సంజీవ్ గాంధీ విగ్రహం వద్ద నిర్వహించిన ఆవిర్భావ వేడుకల్లో భాగంగా పార్టీ పట్టణ అధ్యక్షుడు నోముల ఉపేందర్ గౌడ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి,అనంతరం తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవర్చిన కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సోత్కు సుదర్శన్, మండల సింగల్ విండో చైర్మన్ ఎస్ ప్రభాకర్, నాయకులు గడ్డం రజిని, నేరువట్ల శ్రీనివాస్, పుల్లూరి లక్ష్మణ్, బత్తుల రమేష్, ఎండి నయీమ్, కనకం రాజు, ఎండి సుకూర్, జమల్పురి నర్సోజి, పవన్, పోచంపల్లి లక్ష్మీ, రాధ స్రవంతి తదితరులు పాల్గొన్నారు. బిజెపి ఆధ్వర్యంలో పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలో నిర్వహించిన ఆవిర్భావ వేడుకల్లో భాగంగా పార్టీ పట్టణ అధ్యక్షుడు మార్త కుమారస్వామి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాంటెంకి దుర్గారాజ్, బొడ్ల భూపతి, అట్టెం భీమ్, రంగు శ్రీనివాస్, వెంకటాచారి, దేవి నరసయ్య, ఎల్లయ్య, రవీందర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు. సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని ఏఐటీయూసీ యూనియన్ కార్యాలయంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, భగత్ సింగ్ నగర్ లో నిర్వహించిన కార్యక్రమంలో సిపిఐ సీనియర్ నాయకుడు రాయబారపు వెంకన్న లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమానాథుని సుదర్శన్, నాయకులు సోమిశెట్టి రాజేశం, కంది శ్రీనివాస్, పెద్దపెల్లి బానయ్య, అంథోని దినేష్, సత్యనారాయణ, గాండ్ల సంపత్, సిహెచ్చి శర్మ, ఏఐటీయూసీ సీనియర్ నాయకులు మనోహర్, సిపిఐ పట్టణ కార్యదర్శి కామెర దుర్గారాజ్, నాయకులు బండారి రాజేశం, బియ్యపు పద్మ, ఎండి రసూల్, సుంకరి శ్రీనివాస్, జమీల్, కలమ్మ, సమిందర్ జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని మార్కెట్ ప్రాంతంలో నిర్వహించిన రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో భాగంగా అమరుల స్తూపం చిత్రపటానికి పూలమాలు వేసి, ఘనంగా నివాళులర్పించి, అనంతరం కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో సంఘం పట్టణ అధ్యక్షుడు కొండిల్ల శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ సకినాల శంకర్, ప్రధాన కార్యదర్శి తడిగొప్పుల రవిరాజా, గౌరవ అధ్యక్షుడు బొలిశెట్టి రాజన్న, ముఖ్య సలహాదారుడు బేర వేణుగోపాల్, సమన్వయకర్త గాండ్ల సంజీవ్, నాయకులు పోలు సంపత్, మహారాజ సంపత్, సారంగం, స్వామి తదితరులు పాల్గొన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
సోమవారం,
03-06-2023



# ఎన్నో పోరాట ఘట్టాలు, సంఘర్షణలతో సాధించుకున్న రాష్ట్రం తెలంగాణ

## జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

ఎన్నో పోరాట ఘట్టాలు, సంఘర్షణలతో సాధించుకున్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ తెలిపారు.ఆదివారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి రాహుల్, డిసిపి అశోక్ కుమార్, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సబావత్ మోతిలాల్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి వి రాములు, ప్రత్యేక ఉప పాలనాధికారి (ఎల్ఎఏ, ఆర్ అండ్ ఆర్) డి చంద్రకళ, ఏసిపి ప్రకాష్ లతో కలిసి జిల్లా కేంద్రంలోని బైపాస్ రోడ్డులోని అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ప్రాణత్యాగాలు చేసిన పోరాట వీరులకు నివాళులు అర్పించి, అనంతరం తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం నస్పూర్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో ఏర్పాటు చేసిన అవతరణ దినోత్సవ వేడుకలలో పాల్గొని గౌరవ వందనం స్వీకరించారు. ఈసందర్భంగా మహాత్మాగాంధీ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్, తెలంగాణ తల్లి చిత్రపటాలకు పూలమాల వేసి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పాఠశాలల విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్ మాట్లాడుతూ, ఎందరో మహానుభావులు, సాయుధ పోరాట వీరులు, మేధావులు, ఉపాధ్యాయులు, ఉద్యోగులు, విద్యార్థులు, కార్మిక సంఘాలతో కలిసి వచ్చిన రాష్ట్ర తెలంగాణ అని తెలిపారు. ప్రజలు ముక్త కంఠంతో స్వరాష్ట్ర కాంక్షను వినిపించి, సాధించుకున్న తెలంగాణ దేశంలో 29వ రాష్ట్రంగా ఆవిర్భవించిందన్నారు. ప్రజా సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం నిర్మాణాత్మక ప్రణాళికలతో అన్ని రంగాలలో అభివృద్ధి జరుగుతోందని తెలిపారు. రాష్ట్రంలోని అర్హత గల ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ ఫలాలు అందించేందుకు, సంక్షేమాభివృద్ధి పథకాలు పకడ్బంధీగా అమలు చేసేందుకు అధికార యంత్రాంగం పారదర్శకంగా పని చేస్తోందని, అన్ని సామాజిక వర్గాల ఆకాంక్షలకు అనుగుణంగా, అన్ని ప్రాంతాలు, అన్ని రంగాలకు సమప్రాధాన్యత ఇస్తూ, సమ్మిళిత సమగ్రాభివృద్ధి సాధన దిశగా కృషి చేయడం జరుగుతుందన్నారు. అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో జిల్లా అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా శాఖల అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్వరాష్ట్రంలో ఎంతో అభివృద్ధి సాధించిన సింగరేణి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం స్వరాష్ట్రంలో సింగరేణి ఎంతో అభివృద్ధి సాధించిందని సింగరేణి ఏరియా జిఎం ఏ మనోహర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని సింగరేణి ఆధ్వర్యంలో ఆదివారం ఏరియాలోని అన్ని గనులు, విభాగాలలో ఘనంగా నిర్వహించారు. సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా ముందుగా రామకృష్ణాపూర్ పట్టణంలోని ఠాగూర్ స్టేడియంలో ఏరియా జిఎం ఏ మనోహర్ జాతీయ జెండాను ఆవిష్కరించి, అనంతరం రామకృష్ణాపూర్ సూపర్ బజార్ సెంటర్ వద్ద గల తెలంగాణ తల్లి విగ్రహం వద్దకు చేరుకొని, తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి, రామాలయం చౌరస్తాలోని తెలంగాణ అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ అమరవీరులకు నివాళు లర్పించారు. అనంతరం మందమర్రి పట్టణంలోని ఏరియా జిఎం కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టి అనంతరం పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన కార్యక్రమానికి హాజరై ముందుగా జెండా ఆవిష్కరణ నిర్వహించి, ప్రొఫెసర్ జయశంకర్, అమరవీరుల స్థూపం, తెలంగాణ తల్లి చిత్రపటాలకు పూలమాలవేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ముందుగా పట్టణ ప్రజలకు, అధికారులకు, ఉద్యోగులకు, సింగరేణితో ప్రత్యక్షంగా, పరోక్షంగా సంబంధం ఉన్న ప్రతి ఒక్కరికి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎందరో త్యాగాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందని, వారిని స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనకై సకల జనుల సమ్మెలో పాల్గొని, రాష్ట్ర సాధన ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన సింగరేణి ఉద్యోగుల పాత్ర చాలా కీలకమైనదన్నారు. సింగరేణి ఉద్యోగులు మరింత ఉత్సాహంతో సింగరేణి అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం రాజేశ్వర్ రెడ్డి, ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, సిఎంఓఏఐ ఏరియా అధ్యక్షుడు రమేష్, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, డివైపిఎం ఎండి ఆసిఫ్, ఎస్ అండ్ పిసి ఎస్ఎస్ఓ రవి, సింగరేణి అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో సేవాదళ్ విన్యాసాలు

## ప్రత్యేక తెలంగాణ ఏర్పాట్లు సేవాదళ్ పాత్ర

## రాష్ట్ర సేవా కార్యదర్శి పిట్టల బాలరాజ్

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి





తెలంగాణ దశాబ్ద ఉత్సవాల కార్యక్రమాలలో భాగంగా గాంధీభవంలో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆదివారం జెండా ఆవిష్కరించారు ముఖ్య అతిథిగా డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మంత్రివర్యులు సీతక్క తుమ్మల నాగేశ్వరరావు పొన్నం ప్రభాకర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎంపీ లు ఎమ్మెల్సీలు అనుబంధ సంఘ నాయకులు ప్రత్యేక హెూమానితులు పాల్గొన్నారు గాంధీభవన్ నుంచి సేవాదళ్ రాలి అమరవీరుల స్థూపం గన్ పార్క్ వరకు రాలి నిర్వహించడం జరిగింది కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ నాయకత్వం లో దశాబ్ది ఉత్సవాల మాట్లాడుతూ పది సంవత్సరాలు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు టిఆర్ఎస్ ప్రభుత్వం అవినీతితో కూడుకొని పోయిన ప్రజలు తిరస్కరించారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు జరిగింది ప్రభుత్వం తెలంగాణ ఇచ్చిన శ్రీమతి సోనియా గాంధీ తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తెలంగాణ ప్రజలు అధికారం ఇచ్చినందుకు ప్రత్యేకంగా ధన్యవాదములు ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని ప్రజలు విశ్వాసంతో ఉన్నారు ఈ కార్యక్రమంలో పిట్టల బాలరాజ్ రాష్ట్ర కార్యదర్శి అలాగే డిస్టిక్ ప్రెసిడెంట్ సామల రవీందర్ జనరల్ సెక్రెటరీ ఎండి వాజిద్ రవీందర్ రెడ్డి

# దశాబ్ది కాలం పూర్తి చేసుకున్న తెలంగాణ రాష్ట్రం ::జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్.

## అభివృద్ధి సంక్షేమ పథకాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి. ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు.

## రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్.



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అంగరంగ వైభవంగా జరిగాయి. వేడుకలకు ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ విచ్చేసి అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ ఉద్యమ అమరులకు ఘనంగా నివాళులు అర్పించారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ నకు పోలీసులు గౌరవ వందనంతో జిల్లా యంత్రాంగం తరపున ఘన స్వాగతం పలికారు.జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, జిల్లా ఎస్పీ సుధీర్ రాం నాథ్ కేకన్ గౌరవ వందనాన్ని స్వీకరించారు.అనంతరం కలెక్టర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.తెలంగాణ ఆవిర్భావ వేడుకల సందర్భంగా రాష్ట్ర సాధన పోరాటాలలో అమరులైన వారందరిని స్మరించుకుంటూ, జిల్లాలో అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన ప్రగతి గురించి తన ప్రసంగంలో కలెక్టర్ వివరించారు.ఈ వేడుకలలో జిల్లా అదనపు కలెక్టర్ లు లెనిన్ వత్సల్ టోప్పో, ఎం.డేవిడ్, ఆర్డీవో ఎల్.అలివేలు వివిధ శాఖల అధికారులు, పుర ప్రముఖులు , ప్రజలు , మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమ భువనగిరి గడ్డపై గ్రామ గ్రామాన తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు


## అంతరించిపోయిన ప్రత్యేక తెలంగాణ ప్రజా ఉద్యమానికి పురుడు పోసినగడ్డ భువనగిరి

## తెలంగాణ ప్రజల ఆకాంక్షలతోనే గ్రామ గ్రామాన అగ్గిరగిల్చింది

## మలిదశ తెలంగాణ ఉద్యమం ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు నాంది పలికింది

## మలిదశ ఉద్యమకారులకు ఘనంగా సన్మానాలు

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రవికుమార్





టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

తెలంగాణ రాష్ట్ర ప్రజల బలి దానాలు, ఆకాంక్షలతో పుట్టుకొచ్చిన తెలంగాణ ఉద్యమాన్ని సమైక్యాంధ్ర సమైక్య ఆంధ్రులు వారి రాజకీయ ఆధిపత్యంతో అంతరింపచేసిన ఉద్యమానికి, తెలంగాణ సాయుధ పోరాటాల ఉద్యమాల భువనగిరి 1998లో అగ్గి రగిలించిందని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రవికుమార్, తెలంగాణ ఉద్యమకారుల సంఘం జిల్లా కన్వీనర్ మెరుగు మధు అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా యాదాద్రి భువ నగిరి జిల్లా కేంద్రంలోని అమరవీల స్తూపానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. 1998లో అంకురార్పణ చేసిన మలిదశ ఉద్యమకారులను శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు. మళ్ళీ దశ ఉద్యమం అనంతరం రాష్ట్రవ్యాప్తంగా చెలరేగిన తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమాలను వేసుకొని నాటి జ్ఞాపకాలను గుర్తు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ వాదాన్ని దశాబ్దాలుగా జరుగుతున్న అన్యాయాలను, అధికార కలంకాలతో రాష్ట్రంలోని అనుభవజ్ఞులైన మేధావులు, వివిధ విశ్వవిద్యాలయాల ప్రొఫెసర్లు చరిత్రకారుల తో సుదీర్ఘంగా చర్చించి ఉద్యమ ప్రణాళికలతో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా చర్చకు ప్రత్యేక రాష్ట్ర ఆవిర్భావానికి నాంది పలికిన గడ్డ భువనగిరి అని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక రాష్ట్ర ఆవశ్యకత కు ఉద్యమకారుడు గాది ఇన్నయ్య సేకరించిన సమగ్ర అసమానతల నివేదికలతో స్వతంత్ర సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ మల్లేపల్లి లక్ష్మయ్య ప్రొఫెసర్ కోదండరాం, వివిధ విశ్వవిద్యాలయాల ప్రొఫెసర్లు, విద్యావంతులు, కళాకారులను మమేకం చేసి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమ స్ఫూర్తిని పట్టణాలలో మండలాలలో గ్రామ గ్రామాలలో విస్తరింపజేసి ఎందరో యువకుల బలిదానాలతో నిర్వహించిన మిలియన్ మార్చ్ తో ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు అప్పటి యూపీఏ చైర్మన్ తల్లి సోనియా గాంధీ రాష్ట్ర ధైర్యంగా తెలంగాణ రాష్ట్రాలు ఏర్పాటు చేసి చరిత్రలో నిలిచిపోయిందన్నారు. తదనంతరం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఘనంగా నిర్వహిస్తూ తెలంగాణ రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిని వివరించిన గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ అమరవీరుల స్థూపం కమిటీ కన్వీనర్ మాటూరు అశోక్, ఉద్యమకారులు శెట్టి బాలయ్య యాదవ్, బట్టు రామచంద్రయ్య, బాలేశ్వర్, సింగనమైన మల్లేశం, తుంగతుర్తి రంగారావు, సుర్వి శ్రీనివాస్ గౌడ్, సిపిఐ నాయకుడు ఎండి ఇమ్రాన్, కొత్త బాలరాజు, శోభన్ బాబు, పాత్రికేయులు జీవీ శ్రీనివాస్, యంబ నర్సింహులు, ఎండి ఖాజా భాయ్ ,ఎర్ర జాన్సన్, గొట్టం ఉపేందర్ రెడ్డి, పున్న శ్రీకాంత్, కందుకూరి సోమయ్య, ఫోటోగ్రాఫర్ జాకీర్ హుస్సేన్, ఏర్ర సత్యం, బానోతు బాలన్, ఉద్యమకారుడు కొడారి వెంకటేష్, బానోతు దేవా నాయక్, చల్లగురుగుల రఘుబాబు, మరిపెల్లి శ్రీనివాస్ ,దబ్బేటి వేణు, రాయగిరి శంకర్ , భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్ ,మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ఎం డి తహేర్ , యువజన కాంగ్రెస్ నాయకులు ఎడమ ప్రవీణ్ ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు బెండ శ్రీకాంత్ నాయకులు ఎండి సలావుద్దీన్ తదితరులకి ఘనంగా సన్మానించి, అమరులకు నివాళులర్పించారు.

# అమరవీరుల స్థూపానికి పూలమాలతో ఘనంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే కుంభం

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాలలో భాగంగా భువనగిరి శాసనసభలు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా డిసిసి అధ్యక్షులు సంజీవ రెడ్డి, టిపీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నాక్ ప్రమోద్ కుమార్ లు భువనగిరి పట్టణంలోనీ అమరవీరుల స్థూపానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు ప్రజా పాలనకు శ్రీకారం చుట్టారు. కాంగ్రెస్ పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారనీ, సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ సందర్భంగా జయ జయహే తెలంగాణ గీతం ఆవిష్కరించడం జరిగిందన్నారు. తెలంగాణను ఉద్యమకారులను కాపాడుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ ఒకటే అన్నారు. తెలంగాణ ఉద్యమకారులు బట్టు రామచంద్రయ్య , శెట్టి బాలయ్య యాదవ్, చల్లగురుగుల రఘు బాబు, పడిగెల ప్రదీప్ లు అమరవీరుల స్థూపానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

# తుపాకీతో కాల్చుకుని ఏఆర్ మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్య

ఎపిలో దారుణం జరిగింది. ఓ ఎఆర్ మహిళా కానిస్టేబుల్ తుపాకీతో కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఎపిలోని అన్నమయ్య జిల్లా రాయచోటీలోని ఎస్పి కార్యాలయంలో ఎఆర్ మహిళా కానిస్టేబుల్గా పనిచేస్తున్న చిత్తూరు జిల్లా పుంగనూరుకు చెందిన వేదవతి (22) ఎస్పి కార్యాలయంలోని సెక్యూరిటీ గార్డ్ రూమ్లో తన వద్దనున్న సర్వీస్ తుపాకీతో కాల్చుకుని ఆత్మహత్య చేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు ఘటనా స్థలాన్ని పోలీసు అధికారులు సందర్శించారు. కుటుంబసభ్యులకు సమాచారమందించి, పోస్టుమార్టం నిమిత్తం వేదవతి మృతదేహాన్ని రాయచోటి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు వెల్లడి కావాల్సి ఉంది. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. కేసు పోలీసుల దర్యాప్తులో ఉంది.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948189066